CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 46 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | గురువారం 23 అక్టోబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :46 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | THU 23 OCTOBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# అమరావతికి రూ.100 కోట్ల విరాళం

## ప్రపంచ స్థాయి గ్రంథాలయంనిర్మించనున్న శోభా గ్రూప్

- అమరావతి అభివృద్ధికి దుబాయ్ సంస్థ శోభా రియాల్టీ భారీ విరాళం
- ప్రపంచ స్థాయి లైబ్రరీ నిర్మాణం కోసం రూ.100 కోట్లు కేటాయింపు
- సీఎం చంద్రబాబు దుబాయ్ పర్యటనలో కీలక ప్రకటన
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని శోభా గ్రూప్‌కు ముఖ్యమంత్రి ఆహ్వానం
- అమరావతిని అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు వెల్లడి




పెన్ పవర్ డెస్క్:ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భారీ ఊతం లభించింది. దుబాయ్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం శోభా రియాల్టీ గ్రూప్, అమరావతిలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం (లైబ్రరీ) నిర్మాణానికి రూ.100 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు చేపట్టిన దుబాయ్ పర్యటనలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది.దుబాయ్‌లో శోభా రియాల్టీ గ్రూప్ ఛైర్మన్ రవి మేనన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రవి మేనన్ మాట్లాడుతూ.. అమరావతిలో గ్లోబల్ ప్రమాణాలతో ఒక స్టేట్ లైబ్రరీని ఏర్పాటు చేసేందుకు తమ సంస్థ తరఫున ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. శోభా గ్రూప్ తీసుకున్న ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అమరావతిని ప్రపంచంలోని ఉత్తమ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్న తన ఆశయానికి ఈ విరాళం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు.
ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించేందుకు ఏపీకి రావాలని రవి మేనన్‌ను ఆయన ఆహ్వానించారు. అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలోని గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రాజెక్టులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు.
అమరావతి, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, పోర్టు ఆధారిత అభివృద్ధి జోన్లలో టౌన్‌షిప్‌లు, లగ్జరీ హోటళ్లు, ఐటీ పార్కులు, మాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, ప్రీమియం హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టవచ్చని సూచించారు.
శోభా గ్రూప్ తమ ఆదాయంలో 50 శాతం సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయించడాన్ని చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం పీ4 నమూనాతో "జీరో పావర్టీ మిషన్" అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ దుబాయ్, ఒమన్,

వివరాలు 2లో..



# స్పోర్ట్స్ హబ్ దిశగా ఏపీ..

## ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ సంస్థతో మంత్రి లోకేశ్ భేటీ

- బ్రిస్బేన్‌లో పాపులస్ సంస్థ ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ఏపీని స్పోర్ట్స్ హబ్‌గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న లోకేశ్
- ప్రపంచ ప్రఖ్యాత స్టేడియాల నిర్మాణంలో పాపులస్ సంస్థకు ప్రత్యేక గుర్తింపు
- అత్యాధునిక క్రీడా సౌకర్యాల కల్పనకు సహకరించాలని విజ్ఞప్తి
- పర్యావరణహిత, కమ్యూనిటీ క్రీడా సముదాయాల డిజైన్లు అందించాలని కోరిక
- పర్యాటకం, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ప్రణాళికలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ 'పాపులస్' ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన క్రీడా మైదానాలకు రూపకల్పన చేసిన ఈ సంస్థ సహకారంతో ఏపీలో అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.పాపులస్ సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ షాన్ గల్లఘర్, ఆసియా పసిఫిక్ బిజినెస్

వివరాలు 2లో..

మా నాన్న రాజకీయ జీవితం

# చివరి దశలో ఉంది.. వారసుడు ఎవరంటే

## సిద్ధరామయ్య కుమారుడి సంచలన వ్యాఖ్యలు



- బెళగావిలో జరిగిన ఒక కార్యక్రమంలో యతీంద్ర వ్యాఖ్యలు
- బలమైన, ప్రగతిశీల భావజాలం ఉన్న నాయకుడు ఇప్పుడు అవసరమని వ్యాఖ్య
- ఆ లక్షణాలు సతీశ్ ఝర్కిహోళిలో ఉన్నాయన్న యతీంద్ర

పెన్ పవర్ డెస్క్:కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీ యాంశంగా మారాయి. తన తండ్రి రాజకీయ జీవితం చివరి దశలో ఉందని

వివరాలు 2లో..

# దేశానికి పొలిటికల్ ఇస్లాం పెను ప్రమాదం



- శివాజీ, గురుగోవింద్ సింగ్, మహారాణి ప్రతాప్ పొలిటికల్ ఇస్లాంపై పోరాడారన్న యోగి
- పొలిటికల్ ఇస్లాం ద్వారా దేశాన్ని విడగొట్టే శక్తులను ఉపయోగించుకుంటున్నారని వ్యాఖ్య
- యూపీలో హలాల్ సర్టిఫికెట్‌ను జారీ చేశామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:భారతదేశానికి పొలిటికల్ ఇస్లాం పెను ప్రమాదమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హెచ్చరించారు. ఈ ముప్పుతో మన పూర్వీకులు పోరాడారని, అయితే దాని గురించి అంతగా చర్చ జరగలేదని ఆయన అన్నారు. చరిత్రలో బ్రిటిష్, ఫ్రెంచ్ వలసదారుల

వివరాలు 2లో..

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం.. రష్యా చమురుకు బ్రేక్?

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారుకు రంగం సిద్ధం
- భారత ఉత్పత్తులపై 50 శాతం నుంచి 15 శాతానికి సుంకాలు తగ్గించే అవకాశం
- ఇంధనం, వ్యవసాయ రంగాలే ఈ ఒప్పందంలో కీలకం
- రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ దిగుమతులు తగ్గించుకోనున్న భారత్
- ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్‌లో కీలక చర్చలు

వివరాలు 2లో..



# భారత కార్మికులకు భారీ ఊరట.. కఫాలా విధానాన్ని రద్దు చేసిన సౌదీ అరేబియా

- లక్షలాది విదేశీ కార్మికులకు లభించనున్న స్వేచ్ఛ
- సుమారు 25 లక్షల మంది భారతీయులకు భారీ ఊరట
- 'విజన్ 2030'లో భాగంగా యువరాజు సంచలన సంస్కరణ
- కార్మికుల పాస్‌పోర్టులు లాక్కోవడం, వేధించడంపై ఉక్కుపాదం
- ఇకపై ఉద్యోగం మారేందుకు, దేశం విడిచి వెళ్లేందుకు కార్మికులకు స్వేచ్ఛ

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:సౌదీ అరేబియాలో దశాబ్దాలుగా విదేశీ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కఫాలా కార్మిక స్పాన్సర్‌షిప్ విధా నాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఐదు దశాబ్దాల క్రితం అమల్లోకి



# ఏపీకి వాయుగుండం ముప్పు...

## అతి భారీ వర్షాల నేపథ్యంలో హోంమంత్రి అనిత కీలక హెచ్చరిక



- వాయుగుండంగా మారనున్న తీవ్ర అల్పపీడనం
- దక్షిణ కోస్తా, రాయలసీమకు అతి భారీ వర్షాల హెచ్చరిక
- అధికారులతో హోంమంత్రి వంగలపూడి అనిత ఉన్నతస్థాయి సమీక్ష
- సిద్ధంగా ఉండాలని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలకు ఆదేశాలు
- ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ప్రజలకు సూచన

వివరాలు 2లో..

# భారీ వర్షాలతో తమిళనాడు అతలాకుతలం.. ఇద్దరు మహిళలు మృతి..

- బంగాళాఖాతంలో అల్పపీడనం.. తమిళనాడు, దక్షిణ ఏపీకి రెడ్ అలర్ట్
- కడలూరులో భారీ వర్షాలకు ఇల్లు కూలి ఇద్దరు మహిళల మృతి
- సహాయక చర్యలపై సీఎం స్టాలిన్ సమీక్ష, ప్రత్యేక అధికారుల నియామకం

పెన్ పవర్ డెస్క్:తమిళనాడును భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కడలూరు జిల్లాలో కుండపోత వానకు ఓ నివాసం కూలిపోవడంతో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రాబోయే 24 గంటల్లో తీరం దాటే అవకాశం ఉండటంతో తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా జిల్లాల్లోనూ అత్యంత భారీ

వివరాలు 2లో..





# పాక్‌లో ధరల మంట.. కిలో టమాటా రూ. 600, అల్లం రూ. 750!

- పాకిస్థాన్‌లో ఆకాశాన్నంటిన టమాటా ధర
- రావల్పిండిలో కిలో టమాటా 600 రూపాయలు
- అల్లం రూ. 750, బఠాణీలు రూ. 500కి చేరిక
- ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలే కారణం
- ధరల ధాటికి టమాటాలు అమ్మడం మానేసిన చిరు వ్యాపారులు

పెన్ పవర్ డెస్క్:పొరుగు దేశం పాకిస్థాన్‌లో కూరగాయల ధరలు ఆకాశాన్నం టున్నాయి. ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా నిత్యావసరాల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నా యి. ముఖ్యంగా రావల్పిండి నగరంలో కిలో టమాటా ధర ఏకంగా 600 రూపాయలకు

వివరాలు 2లో..

# త్వరలోనే రాజయ్యపేటకు జగన్ వస్తారు

- బల్క్ డ్రగ్ పార్క్ వద్దంటూ రాజయ్యపేట మత్స్యకారుల ఆందోళన
- తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేస్తామని బొత్స హామీ
- హోంమంత్రి అనిత రాజకీయాల నుంచి తప్పుకోవాలని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదనతో అట్టుడుకుతున్న అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పార్కును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండగా,

వివరాలు 2లో..

# జీవికా దీదీలకు నెలకు రూ.30 వేలు.. తేజస్వి యాదవ్ భారీ హామీ

- బీహార్ ఎన్నికల వేళ ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కీలక హామీ
- వారి ఉద్యోగాల పర్మినెంట్‌తో పాటు రుణమాఫీ చేస్తామని ప్రకటన
- వడ్డీ లేని రుణాలు, రూ.5 లక్షల బీమా కల్పిస్తామన్న తేజస్వి

పెన్ పవర్ డెస్క్:బీహార్ ఎన్నికల రాజకీయాలు వేడెక్కు తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఒక భారీ హామీని ప్రకటిం చారు. రాష్ట్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే, స్వయం సహాయక బృందాల్లో పనిచేస్తున్న 'జీవికా దీదీ'

వివరాలు 2లో..



# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం.. రష్యా చమురుకు బ్రేక్?

భారత్, అమెరికా మధ్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే భారత ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న సుంకాలను 50 శాతం నుంచి 15-16 శాతానికి తగ్గించే అవకాశం ఉందని 'మింట్' పత్రిక ఒక కథనాన్ని ప్రచురించింది. అయితే, ఇంధనం, వ్యవసాయ రంగాలే కీలకంగా ఉన్న ఈ ఒప్పందంలో భాగంగా భారత్.. రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను క్రమంగా తగ్గించుకోవాల్సి ఉంటుందని తెలుస్తోంది.

ఈ పరిణామాల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ఫోన్‌లో సంభాషించారు. ఈ సంభాషణలో ప్రధానంగా వాణిజ్యం, ఇంధన అంశాలపై చర్చించినట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు.

రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తామని ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని మోదీ కూడా ట్రంప్‌తో మాట్లాడినట్లు ధ్రువీకరించారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపినందుకు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అయితే, చర్చించిన అంశాల వివరాలను ఆయన వెల్లడించలేదు. ఉగ్రవాదంపై రెండు దేశాలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ఒప్పందంలో భాగంగా, జన్యుమార్పిడి చేయని అమెరికా మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులకు భారత్ అనుమతించే అవకాశం ఉందని సమాచారం. సుంకాలు, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలను

ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేయవచ్చని తెలుస్తోంది. ఈ నెలలో జరగనున్న ఆసియాన్ సదస్సులోనే ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై తుది ప్రకటన వెలువడవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ విషయంపై వ్యాఖ్యానించేందుకు భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వైట్ హౌస్ వెంటనే స్పందించలేదు.

## ఎడిటర్ వ్యూ

# పెట్టుబడి వేటలో లోకేష్

ఏపీ ప్రభుత్వం దూకుడు పెంచింది. పెట్టుబడుల వేటలో పడింది. ఒకవైపు మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారు. సీఎం చంద్రబాబు నవంబర్ మొదటి వారంలో లండన్ పర్యటనకు వెళ్ళనున్నారు. అయితే తాజాగా ఈరోజు గల్ఫ్ దేశాల పర్యటనకు బయలుదేరనున్నారు చంద్రబాబు. దుబాయ్, అబుదాబి, యూఏఈ లో పర్యటించనున్నారు. వచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. పారిశ్రామికవేత్తల కోసం ఆయన పర్యటన కొనసాగునుంది. స్వయంగా ఆదేశాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలతో రోడ్ షో నిర్వహించనున్నారు. పెట్టుబడులను ఆహ్వానించనున్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వారికి వివరించనున్నారు.

ప్రధానంగా ఏపీలో రియల్ ఎస్టేట్, భవన నిర్మాణం, లాజిస్టిక్స్, రవాణా, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. వివిధ దేశాల నుంచి పెట్టుబడుదారులను ఆకర్షించి.. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలని భావిస్తున్నారు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి వెళ్ళనున్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులను సైతం తీసుకెళ్లనున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు వీరంతా వివరించనున్నారువచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. ప్రపంచ దిగ్గజ సంస్థలు కూడా వచ్చే అవకాశం ఉంది. ఏపీ ప్రభుత్వం వారితో కీలక ఒప్పందాలు చేసుకునే పరిస్థితి ఉంది. అందుకే ఇప్పుడు భారీగా పెట్టుబడులు వచ్చే వీలుగా సీఎం చంద్రబాబు గల్ఫ్ పర్యటనకు వెళ్తున్నారు. అక్కడ ఉండే ఎన్నారై, ప్రవాసాంధ్రులను సైతం కలవనున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టించే వీలుగా వారిని ఒప్పించనున్నారు. మరోవైపు నవంబర్ రెండు నుంచి ఐదు వరకు లండన్ పర్యటనకు వెళ్తున్నారు చంద్రబాబు. అది కూడా పెట్టుబడుల సాధనే లక్ష్యంగా కొనసాగనుంది. ఏపీ అభివృద్ధికి పరిశ్రమల రాక అనేది కీలకం అని భావిస్తున్న కూటమి ప్రభుత్వం.. విశాఖ పెట్టుబడుల సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గతంలో సీఎం చంద్రబాబు సింగపూర్, దావోస్ లలో పర్యటించి పెట్టుబడుదారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా, సీఎం చంద్రబాబు గల్ఫ్ దేశాల పర్యటన ఒకే సమయంలో జరుగుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తాయని మాత్రం ఒక అంచనా ఉంది.

# దేశానికి పొలిటికల్ ఇస్లాం పెను ప్రమాదం

- మొదటి పేజి తరువాయి

ప్రస్తావన ఉన్నప్పటికీ, పొలిటికల్ ఇస్లాంపై ప్రస్తావన చాలా తక్కువగా వచ్చిందని అన్నారు. గోరఖ్‌పూర్‌లో జరుగుతున్న ఆరెస్సెస్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ, గురుగోవింద్ సింగ్, మహారాణా ప్రతాప్, మహారాణా సంగా వంటి వీరులు పొలిటికల్ ఇస్లాంపై పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ చరిత్రను ఎవరూ పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. పొలిటికల్ ఇస్లాం ద్వారా దేశాన్ని విడగొట్టేందుకు చాంగూర్ బాబా వంటి శక్తులను ఉపయోగించుకుంటారని, అలాంటి శక్తుల నుంచి రక్షించేందుకు సమాజాన్ని ఏకం చేసే కృషిని ఆరెస్సెస్ కొనసాగిస్తోందని అన్నారు. మతమార్పిడులకు సిద్ధపడేవారికి కులం ఆధారంగా చాంగూర్ బాబా డబ్బులు ఆఫర్ చేసేవారిని ఆదిత్యనాథ్ తెలిపారు. ఈ డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయో ఎవరికీ తెలియదని అన్నారు. ఎక్కడో విదేశాల నుంచి రావడం లేదని, మీ నుంచే వస్తున్నాయని ప్రజలను ఉద్దేశించి అన్నారు. మీరు ఏదైనా వస్తువులు కొన్నప్పుడు దానిపై హలాల్ సర్టిఫికెట్ ఉందో లేదో చూసుకోవాలని అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో హలాల్ సర్టిఫికెట్‌ను జారీ చేశామని అన్నారు. ఆశ్చర్యకరమేమంటే హలాల్ సర్టిఫికెట్ ఉన్న వస్తువుల్లో సబ్బులు, దుస్తులు, అగ్గిపెట్టెలు ఉన్నాయని అన్నారు. కేంద్రం నుంచి లేదా రాష్ట్రం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే హలాల్ సర్టిఫికేషన్ పేరుతో రూ. 25,000 కోట్లు పోగు చేశారని ఆరోపించారు. ఈ డబ్బును ఉగ్రవాదం, లవ్ జిహాద్, మతమార్పిడులకు ఖర్చు చేస్తుంటారని యోగి ఆరోపించారు. ఏదైనా వస్తువు కొనేటప్పుడు ఎవరు తయారు చేశారో చూసుకోవాలని అన్నారు.

# ఏపీకి వాయుగుండం ముప్పు...

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 12 గంటల్లో వాయుగుండంగా బలపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ వాయుగుండం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వైపు కదులుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, వాయుగుండం ప్రభావంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "అత్యవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చేయవద్దు. ప్రాణనష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం" అని ఆమె స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం జాతీయ, రాష్ట్ర విపత్తు స్పందన దళాలు (ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్), పోలీసు, అగ్నిమాపక సిబ్బందిని సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కంట్రోల్

రూమ్‌లను 24 గంటలూ పనిచేసేలా చూడాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులపై హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర సహాయం కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెచ్చిందని, ప్రజలు 112, 1070, లేదా 18004250101 నెంబర్లను సంప్రదించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

# అమరావతికి రూ.100 కోట్ల విరాళం

- మొదటి పేజి తరువాయి

బహ్రెయిన్, ఖతార్, బ్రూనై దేశాలతో పాటు భారతదేశంలోని 14 రాష్ట్రాల్లోని 27 నగరాల్లో ప్రాజెక్టులు నిర్వహిస్తోందని రవి మేనన్ ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు హాజరుకావాలని శోభా రియాల్టీ యాజమాన్యాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# మా నాన్న రాజకీయ జీవితం చివరి దశలో ఉంది.. వారసుడు ఎవరంటే

- మొదటి పేజి తరువాయి

ఆయన పేర్కొనడం గమనార్హం. అంతేకాకుండా, కర్ణాటకలో కాంగ్రెస్ నాయకత్వాన్ని చేపట్టడానికి సతీశ్ ఝుర్కిహొళి అర్హుడని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు ముఖ్యమంత్రి మార్పు అంశంపై సంకేతాలు ఇస్తున్నట్లుగా ఉన్నాయి. స్వయంగా ముఖ్యమంత్రి కుమారుడే ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. బెళగావి జిల్లాలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో యతీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాల్లో తన తండ్రి చివరి దశలో ఉన్నారని, ఈ సమయంలో బలమైన, ప్రగతిశీల భావజాలం కలిగిన నాయకుడు ఆయనకు అవసరమని అన్నారు. అటువంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. సతీశ్‌కు ఆ లక్షణాలు ఉన్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నడిపించేందుకు ఆయన సరైన వ్యక్తి అని యతీంద్ర అన్నారు. పెద్ద బాధ్యతలు స్వీకరించడానికి ఆయన సిద్ధంగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి మార్పును ఉద్దేశించి యతీంద్ర ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి మార్పు అంశంపై సిద్ధరామయ్య, డి.కె. శివకుమార్ మధ్య ఇప్పటికే పరోక్షంగా వాగ్యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సమయంలో సతీశ్ పేరు తెరపైకి రావడం గమనార్హం.

# భారత కార్మికులకు భారీ ఊరట.. కఫాలా విధానాన్ని రద్దు చేసిన సౌదీ అరేబియా

- మొదటి పేజి తరువాయి

వచ్చిన ఈ అమానవీయ వ్యవస్థకు ముగింపు పలుకుతూ తీసుకున్న ఈ నిర్ణయంతో కోటి ముప్పై లక్షల మంది విదేశీ కార్మికులకు విముక్తి లభించనుంది. వీరిలో సుమారు 25 లక్షల మంది భారతీయులు ఉండటం గమనార్హం. ఈ మేరకు బుధవారం నివేదికలు ధ్రువీకరించాయి.

### ఏమిటీ కఫాలా వ్యవస్థ?

1950వ దశకంలో సౌదీ అరేబియా ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి భారత్, ఇతర ఆగ్నేయాసియా దేశాల నుంచి కార్మికులను రప్పించేందుకు కఫాలా విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం ప్రకారం, ప్రతి విదేశీ కార్మికుడికి ఒక 'కఫీల్' లేదా 'స్పాన్సర్' ఉంటారు. వీరు ఒక వ్యక్తి కావచ్చు లేదా ఒక కంపెనీ కావచ్చు. కార్మికుడి పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవడం, వారి జీతాలను నిలిపివేయడం, వారు ఎప్పుడు ఉద్యోగం మారాలి, ఎప్పుడు దేశం విడిచి వెళ్లాలో నిర్ణయించడం వంటి అమానవీయ అధికారాలు ఈ స్పాన్సర్లకు ఉండేవి. కనీసం తమపై జరుగుతున్న వేధింపుల గురించి ఫిర్యాదు చేయాలన్నా స్పాన్సర్ అనుమతి తీసుకోవాల్సిన దయనీయ పరిస్థితి ఉండేది. ఈ విధానం కార్మికుల హక్కులను కాలరాయడమే కాకుండా, వారిని వెట్టిచాకిరీలోకి నెడుతోందని కార్మిక, మానవ హక్కుల సంఘాలు ఏళ్లుగా తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.

### 'విజన్ 2030'లో భాగంగానే ఈ సంస్కరణ

సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'విజన్ 2030' ప్రణాళికలో భాగంగానే ఈ కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టారు. దేశ ప్రతిష్ఠను పెంచడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, ఆర్థిక వ్యవస్థను వైవిధ్యభరితం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా 2029లో జరగనున్న ఆసియా వింటర్ గేమ్స్ వంటి అంతర్జాతీయ కార్యక్రమాలకు ముందు దేశంలో కార్మిక సంస్కరణలు తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. గతంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) సైతం కఫాలా వంటి స్పాన్సర్‌షిప్ విధానాలు కార్మికుల హక్కులను హరిస్తాయని, బలవంతపు వెట్టిచాకిరీకి దారితీస్తాయని పేర్కొంది. సౌదీ అరేబియా తాజా నిర్ణయంతో కార్మికులు స్వేచ్ఛగా ఉద్యోగాలు మారేందుకు, అవసరమైతే దేశం విడిచి వెళ్లేందుకు మార్గం సుగమం కానుంది.

# జీవికా దీదీలకు నెలకు రూ.30 వేలు.. తేజస్వి యాదవ్ భారీ హామీ

- మొదటి పేజి తరువాయి

కమ్యూనిటీ కార్యకర్తలకు ప్రతి నెలా రూ.30,000 గౌరవ వేతనం చెల్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ హామీలతో మహిళా ఓటర్లలో కొత్త చర్చకు తెరలేపారు.

కేవలం వేతనం ఇవ్వడమే కాకుండా, వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని కూడా తేజస్వి హామీ ఇచ్చారు. జీవికా దీదీలు తీసుకున్న రుణాలన్నింటినీ మాఫీ చేస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో వారికి వడ్డీ లేని రుణాలు, రూ.5 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తామని హామీల వర్షం కురిపించారు. బీహార్‌లో దాదాపు 10 లక్షల మంది ఉన్న జీవికా దీదీలే లక్ష్యంగా ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఎన్డీయే ప్రభుత్వంపై తేజస్వి విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేయడాన్ని ఆయన 'లంచం'గా అభివర్ణించారు. ఆ మొత్తం సాయం కాదని, రుణమని స్వయంగా కేంద్రమంత్రి అమిత్ షానే చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. భవిష్యత్తులో ప్రభుత్వం ఆ డబ్బును తిరిగి వసూలు చేస్తుందని ఆయన అన్నారు.

### ఎవరీ జీవికా దీదీలు?

గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత లక్ష్యంగా బీహార్ ప్రభుత్వం 2007లో 'జీవిక' అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని కింద స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసి మహిళలకు రుణాలు, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పనిచేస్తున్న వారినే 'జీవికా దీదీలు' అని పిలుస్తారు. రాష్ట్ర రాజకీయాల్లో వీరు బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు.

# త్వరలోనే రాజయ్యపేటకు జగన్ వస్తారు

- మొదటి పేజి తరువాయి

వారికి సంఘీభావం తెలిపేందుకు వైసీపీ నేతలు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా తమ గోడును విన్నవించిన మత్స్యకార మహిళలు.. ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు.

మత్స్యకారుల సమస్యలను విన్న బొత్స సత్యనారాయణ వారికి భరోసా ఇచ్చారు. త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ రాజయ్యపేటకు వస్తారని, పార్టీ మొత్తం మత్స్యకారులకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. "బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తున్న ప్రజలు సంఘ విద్రోహ శక్తులా? ఈ నిర్బంధం ఎందుకు?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బల్క్ డ్రగ్ పార్క్‌ను రద్దు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. హోంమంత్రి అనితకు పాలన చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలని తీవ్రస్థాయిలో విమర్శించారు. గ్రామస్తుల అభిప్రాయాలను జగన్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్ కూడా ప్రభుత్వంపై, హోంమంత్రి అనితపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల

ముందు బల్క్ డ్రగ్ పార్క్ వల్ల క్యాన్సర్లు వస్తాయని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చారని కన్నబాబు ఆరోపించారు. అనితను గెలిపించినందుకు ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని అన్నారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా, 2029లో అధికారంలోకి రాగానే వాటన్నింటినీ ఎత్తివేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ.. వైసీపీ మొదటి నుంచి బల్క్ డ్రగ్ పార్క్‌కు వ్యతిరేకమని గుర్తుచేశారు. "గ్రామంలోకి రావాలంటే పోలీసులు ఆధార్ కార్డులు అడుగుతున్నారు. మరికొన్ని రోజులు పోతే పాస్‌పోర్టులు కూడా అడుగుతారేమో. వందల ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న ప్రజలు ఈ దేశ పౌరులు కారా?" అని ఆయన ప్రశ్నించారు.

# భారీ వర్షాలతో తమిళనాడు అతలాకుతలం.. ఇద్దరు మహిళలు మృతి..

- మొదటి పేజి తరువాయి

వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ శాఖ తమిళనాడులోని చెంగల్‌పట్టు, విల్లుపురం, కడలూరు, మైలాడుతురై జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాలకు కూడా రెడ్ అలర్ట్ ప్రకటించింది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 24 గంటల వ్యవధిలో 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రెడ్ అలర్ట్ జారీ అయిన జిల్లాలకు 12 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సహాయక శిబిరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చెంగల్‌పట్టు కలెక్టర్ డి. స్నేహ మాట్లాడుతూ, "వర్షాలకు ముందే పూడికతీత పనులు పూర్తి చేశాం. నీటిని తోడే పంపులు, సహాయక కేంద్రాలు, కమ్యూనిటీ కిచెన్లు సిద్ధంగా ఉన్నాయి" అని తెలిపారు. భారీ వర్షాల

కారణంగా తమిళనాడులోని 13 జిల్లాల్లో పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. తూత్తుకుడి, తిరువారూర్ జిల్లాల్లోని పలు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. నాగపట్నం, తిరువారూర్ జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జేసీబీలు, బోట్లు, చెట్లను తొలగించే యంత్రాలతో పాటు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందాలను సిద్ధంగా ఉంచారు.

# పాక్‌లో ధరల మంట.. కిలో టమాటా రూ. 600, అల్లం రూ. 750!

- మొదటి పేజి తరువాయి

చేరడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రస్తుతం టమాటాలకు డిమాండ్ ఎక్కువగా ఉందని, కానీ సరఫరా చాలా తక్కువగా ఉందని రావల్పిండి సబ్జీ మండీ ట్రేడర్స్ యూనియన్ అధ్యక్షుడు గులాం ఖాదిర్ తెలిపారు. "ఆఫ్ఘనిస్థాన్ నుంచి టమాటాల దిగుమతి పూర్తిగా నిలిచిపోయింది. సరఫరా తిరిగి పునరుద్ధరించబడే వరకు ధరలు తగ్గే అవకాశం లేదు" అని ఆయన స్పష్టం చేశారు. టమాటాలే కాకుండా ఇతర కూరగాయల ధరలు కూడా మండిపోతున్నాయి. కిలో అల్లం ధర రూ. 750కి చేరగా, వెల్లుల్లి రూ. 400, బఠాణీలు రూ. 500 పలుకుతున్నాయి. ఉల్లిపాయల ధర కిలోకు రూ. 120కి పెరిగింది. క్యాప్సికమ్, బెండకాయలు కిలో రూ. 300 చొప్పున అమ్ముతున్నారు. గతంలో ఉచితంగా ఇచ్చే కొత్తిమీర చిన్న కట్ట ఇప్పుడు రూ. 50కి చేరిందని స్థానిక మీడియా పేర్కొంది. పండ్ల ధరలు కూడా ఇదే స్థాయిలో ఉన్నాయి. యాపిల్స్ కిలో రూ. 250 నుంచి 350, ద్రాక్ష రూ. 400 నుంచి 600 వరకు అమ్ముతున్నారు. ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది చిరు వ్యాపారులు టమాటాలు, బఠాణీలు, అల్లం, వెల్లుల్లి వంటివి అమ్మడం మానేశారు. పాకిస్థాన్ ఇటీవల ఆఫ్ఘన్ భూభాగంపై వైమానిక దాడులు చేయడం, ఆ దేశ శరణార్థులను బలవంతంగా వెనక్కి పంపడం వంటి పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఈ ఉద్రిక్తతలే ప్రస్తుతం నిత్యావసరాల సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇరాన్ నుంచి దిగుమతి చేసుకునే కూరగాయల కంటే వాఘా సరిహద్దు ద్వారా భారత్ నుంచి వచ్చే కూరగాయలు చౌకగా లభిస్తాయని ఓ వ్యాపారి చెప్పినట్లు స్థానిక పత్రికలు నివేదించాయి.

# స్పోర్ట్స్ హబ్ దిశగా ఏపీ..

- మొదటి పేజి తరువాయి

డెవలప్‌మెంట్ హెడ్ ఎలిజిబెత్ డిసిల్వాలతో మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. 40 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న పాపులస్ సంస్థ.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ (సర్దార్ పటేల్) స్టేడియం, లండన్ ఒలింపిక్ స్టేడియం, న్యూయార్క్‌లోని యాంకీ స్టేడియం వంటి 3,500కు పైగా ప్రాజెక్టులను డిజైన్ చేసింది. ప్రస్తుతం భారత్‌లో ఎల్ అండ్ టీ సంస్థతో కలిసి పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై పనిచేస్తోంది.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఏపీలో క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు సహకరించాలని కోరారు. "రాష్ట్రంలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియంలు, శిక్షణా కేంద్రాల నిర్మాణానికి మీ డిజైన్ సహకారం అందించండి. పర్యావరణ హితమైన, ఇంధన సామర్థ్యం గల క్రీడా, వినోద వేదికల నిర్మాణంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి" అని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కమ్యూనిటీ క్రీడా సముదాయాలు, పర్యాటకాన్ని, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా ఇంటిగ్రేటెడ్ ఈవెంట్ స్పేస్‌ల రూపకల్పనలో కూడా భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు.

# ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన నాయకులు



### తెలుగుదేశం మండల అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 22 :-**జీకే విధి మండలం రింతాడ గ్రామం దగ్గర నేషనల్ హైవే రహదారి పై కూరగాయలు విక్రయిస్తున్న గిరిజనులపై ఆర్ వి నగర్ శాంతి సాధన పాఠశాల చెందిన బొలెరో వాహనం అక్కడ ఉన్న జనాలపైకి రావడంతో ఒకరు మృతి చెందారు కొంతమందికి తీవ్ర గాయాలు చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు చింతపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, రింతాడ గ్రామం చెందిన తమ సామాజివర్గానికి చెందిన, మృతి చెందిన తులసి,గాయపడిన బంధువులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రేమల ఆనంద్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా





# కోటి సంతకాల సేకరణకు నాంది పలికిన సిరమ్మ

### భీమిలి పాత బస్టాండ్ వద్ద ప్రజలతో కలిసి ఉద్యమానికి శ్రీకారం

**భీమిలి, పెన్ పవర్ అక్టోబర్ 22 :**వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్య మానికి భీమిలి నియోజకవర్గంలో నాంది పలికింది. భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త, ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆదేశాల మేరకు ఆయన కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ బుధ వారం భీమిలి పాత బస్టాండ్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలలో ఉత్సా హం నెలకొని, కార్యక్రమం ఉల్లాసంగా కొనసాగిం ది.సిరమ్మ మాట్లాడుతూ కోటి సంతకాల సేక రణ ను ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలి. పేద ప్రజలకు విద్యా, వైద్య సదుపాయాలు అందు బాటులో లేవు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రైవేట్ పరంగా మార్చేస్తే పేదలకు వైద్యం ఎక్కడ అందుతుంది అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మైలపిల్లి షణ్ముఖరావు 3వ వార్డ్ ఇన్‌చార్జ్, వైసీపీ, కదిరి ఎల్లాజీ ఎక్స్ కౌన్సిలర్, మైలపిల్లి లక్ష్మణరావు ఎక్స్ కౌన్సి లర్, ఆళ్లపల్లి నరసింహారావు, వాసుపల్లి కొండబాబు, వాసుపల్లి జగ్గారావు, కొండ్రు రామవరసప్పుడు, పీతల శంకర్రావు, బోన్ సంజీవరావు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్య క్షుడు తోట వాసు, ఇతర సీనియర్ నాయకు లు, ముఖ్య నాయకులు,సభ్యులు పాల్గొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన తెలియజేశారు.

# పర్యావరణ రహిత పర్యాటక అభివృద్ధి కి

# జిల్లా ప్రజల సహకరించాలి



జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు.



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్22:**పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన పాడేరు ఫారెస్ట్ డివిజన్ లో వంజంగి మేఘాల కొండ , అరకు ఫారెస్ట్ డివిజన్ లో మాడగడ వ్యూ పాయింట్ అభివృద్ధిపై, పాడేరు మండలంలోని పంచాయితీలు వంజంగి , లగిశపల్లి , కాడేరు మూడు పంచాయితీలు, అరకు మండలంలోని మాడగడ పంచాయితీ దాని మధుర గ్రామమైన పకన గూడ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, వాటాదారులతో వేరువేరుగా సమన్వయ సమావేశం నిర్వహించారు. వంజంగి , మాడగడ పర్యాటక అభివృద్ధికై స్థానిక ప్రజానీక అభిప్రాయాలను తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వనసంరక్షణ సమితి ఆధ్వర్యంలో వంజంగి , మాడగడ అభివృద్ధికై స్థానికులు , ఫారెస్ట్ , రెవెన్యూ వారి సహకారముతో అభివృద్ధి ప్రణాళికలు రచించుటకు జిల్లా యంత్రాగం గ్రామసభలు పెట్టి ప్రజల సలహాలు సూచనలుతో ముందుకు వెలుతుందన్నారు. స్థానిక ప్రజానీకానికి లబ్ది చేకూరే విధముగానే జిల్లా అధికార యంత్రాంగం పనితీరు ఉంటుందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం అభివృద్ధి ఏర్పాటు పై సాధ్యాసాధ్యాలను పరిశలించడానికి జిల్లా అధికార యంత్రాంగం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ , ఫారెస్ట్ , రెవెన్యూ , పంచాయత్ రాజ్ శాఖల ఉమ్మడి సహకారంతో ముందుకు వెళుతుందన్నారు. కమ్యూనిటీకి లబ్ది చేకూరే విధముగా కమ్యూనిటీ బేస్డ్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , ప్రజల ఆర్థిక , జీవన పరిస్థితులు మెరుగు పరచడానికి కృషి చేస్తున్నామని , పర్యాటక అభివృద్ధికి ఉత్తమమైన విధానాలను అవలంబిస్తున్నామని , జిల్లా పర్యాటక అభివృద్ధి విషయంలో ప్రజలు ఎటువంటి అపోహలకు తావివ్వరాదని కోరారు . పర్యాటక ప్రదేశాలు రిజర్వు ఫారెస్ట్ లో ఉన్నందున మీ అభిప్రాయాలకి ముందు విలువనిచ్చి పర్యావరణానికి హాని కలుగకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసి ఉన్నందున ప్రజలు కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం కలిగే ఉపయోగాలను గమనించాలన్నారు . ఆయా ప్రాంతాలు పర్యాటకముగా అభివృద్ధి చెందితే వాటి నుండి వచ్చే సంపద ఆయా ప్రాంతాల ప్రజలకు జీవన పరిస్థితులు మెరుగుపరచడానికి ఎంతో దోహద పడతాయన్నారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను సావధానముగా విని పరిష్కారానికి , మౌలిక వసతులు కల్పించడానికి కృషిచేస్తామన్నారు.

ఈ కార్యక్రమములో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి తిరుమణి శ్రీ పూజ, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పి.వి. సందీప్ రెడ్డి, సహాయ కలెక్టర్ సాహిత్, ఇంచార్జ్ ఆర్డి %శ్రీ%వో పాడేరు ఎస్.వి.ఎస్. లోకేశ్వరా రావు, పలువురు ఫారెస్ట్ అధికారులు, వంజంగి , లగిశపల్లి , కాడేరు , మాడగడ పంచాయతీల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు , వాటాదార్లు , స్థానికులు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

# లోతేరు బాలుర వసతి గృహంలో రెండేళ్లుగా కొనసాగుతున్న డిప్యూటీ వార్డెన్.

పాఠశాల యాజమాన్యం ప్రోత్సహం...
స్థానిక అధికారులు అండదండాలు..

-4లో

# స్పీకర్ ను కలిసిన మాజీ వైసిపి నేతలు



**నర్సీపట్నం, పెన్ పవర్ (అక్టోబర్ 22) :**ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, సీనియర్ నాయకుడు గుడబండి నాగేశ్వరరావు (జిఎన్ఆర్) లు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నంలో పర్యటించిన సమయంలోనే వీరంతా ఆపార్టీని వీడి షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆరోజు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ టిడిపి కండువాలు కప్పి వీరందరినీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆ సమయంలో అయ్యన్నపాత్రుడు లండన్ పర్యటనలో ఉండడంతో వీరు కలిసే అవకాశం రాలేదు. ఇటీవల పర్యటన ముగించుకొని వచ్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడను వీరంతా తమ అనుచరులతో మర్యాదపూర్వకంగా కలిశారు. వీరందరిని అయ్యన్నపాత్రుడు సాలువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాజకీయాలు ఎవరికి శాశ్వతం కాదని, మనం చేసిన అభివృద్ధి జనం చెప్పుకోవాలని అన్నారు. రాజకీయాల్లో మంచి చేసినా, చెడు చేసినా విమర్శలు సర్వ సాధారణమని అన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ లాంటి వారికే రాజకీయాల్లో ఓటములు తప్పలేదని గుర్తు చేశారు. 1983 నుండి రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు చూసానన్నారు. మున్సిపాలిటీని పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉండాలని, అందుకు మీరంతా సహకరించాలని పిలుపునిచ్చారు. మీ అందరి సహకారంతో నర్సీపట్నం రూపు రేఖలు మారుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వన్ స్టాప్ భవన నిర్మాణ శంకుస్థాపన.



**శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న.మంత్రి సంధ్యారాణి. ప్రభుత్వ విప్, తోయక జగదీశ్వరి.**



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 22.పెన్ పవర్.**పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో మహిళ శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఏర్పాటు చేస్తున్న వన్ స్టాప్ కేంద్ర భవన నిర్మాణానికి బుధవారం నాడు రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తో కలిసి ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం నాడు శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి 60 లక్షలు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి.గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేసి వారికి పసుపు,కుంకుమ అందజేశారు.అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ లో మంత్రి సంధ్యారాణి,ప్రభుత్వ విప్,తోయక్క జగదీశ్వరి ఫోటో దిగారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వ్యాసరచనలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు.అలాగే వన్ స్టాప్ భవన నిర్మాణం వలన జరిగే ప్రయోజనాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర,జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి,ఏఎస్పి అంకిత సురాణ,ఐసిడిఎస్ పిడి కనకదుర్గ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో వసతుల కరువు.





**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 22. పెన్ పవర్.** మండలం లో గల రేగిడి అంగన్వాడీ కేంద్రంలో కనీస వసతులు లేవని స్థానికులు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో మరుగుదొడ్లు అసంతృప్తిగా నిర్మించారని,సెప్టిక్ ట్యాంకు కూడ కనెక్షన్ ఇవ్వలేదని దానితో పిల్లలను ఆరుబయట కు తీసుకు వెళ్లాల్సిన దుస్థితి ఉందన్నారు.సరైన నాణ్యతలేని సామాగ్రి తో నిర్మించరని స్థానికులు అన్నారు.అదేవిధంగా అంగనవాడి కేంద్రం చుటు ప్రహరీ గోడ లేకపోవడం రోడ్డుకు దగ్గరగా ఉండడంతో ఏ సమయంలో నైనా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అంగన్వాడి సిబ్బంది భయందోళనలతో ఉన్నామని,సంబంధిత అధికారులు స్పందించి ప్రహరీగోడ,టాయిలెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని కోరారు.

# కొమరం భీమ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు.



**పాడేరు,పెన్ పవర్ అక్టోబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గోమంగి మండల సాధన సమితి నాయకులు కూడ బొంజు బాబు, సల్లంగి ఉమామహేశ్వరరావు, కాతారి సురేష్ కుమార్, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు వంతల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ: కొమరం భీమ్ 1901 అక్టోబర్ 22న తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా, సంకేపల్లి గ్రామంలో గోండ్ తెగకు చెందిన దంపతులకు జన్మించారు. అతను నిజాం పాలనపై "జల్, జంగల్, జమీన్" (నీరు, అడవి, భూమి) నినాదంతో పోరాడిన ఆదివాసీ విప్లవ వీరుడు. నిజాం అధికారాలకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన ఆయన, 1940లో సాయుధ పోలీసుల చేతిలో హత్యకు గురయ్యారు.

నిజాం పాలనపై తిరుగుబాటు నిజాం పాలనలో ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించారు.

పశువుల కాపర్లపై విధించిన అన్యాయమైన పన్నులకు వ్యతిరేకంగా , భూమికోసం, విముక్తి కోసం, కనకన మండే అగ్నిజ్వాలగా మారిన

కొమురం భీమ్. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సిపిఐ మండల కార్యదర్శి చంటిబాబు, గోమంగి మండల సాధన సమితి నాయకులు సల్లంగి కొండలరావు, బట్టి బాలాజీ, చల్లంగి చంటిబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంతల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పుట్టిందే శవ రాజకీయాల నుండి

**వెలమ కార్పోరేషన్ డైరక్టర్ సూర్యచంద్ర**



**నర్సీపట్నం, పెన్ పవర్ (అక్టోబర్ 22 ) :**కందుకూరు ఘటనపై వైసీపీ శవ రాజకీయాలు చేస్తుందని వెలమ కార్పోరేషన్ డైరక్టర్ రాజాన సూర్యచంద్ర ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కందుకూరులో జరిగిన ఘటనను బూచిగా చూపించి ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను ఏ1 గా చేర్చాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఏ2గా, మంత్రి నారా లోకేష్ ను ఏ3గా చేర్చాలని వైసీపీ నాయకుడు జక్కంపూడి రాజా అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి పుట్టిందే శవ రాజకీయాలతోనని ఎద్దేవా చేశారు. అటువంటి పార్టీ చెప్పే మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కందుకూరు ఘటనను కులాలతో ముడి పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక పక్క తండ్రి చనిపోయి భౌతికకాయం ఇంటికి కూడా చేరని పరిస్థితిలో ముఖ్యమంత్రి పదవి కోసం వై.యస్.జగన్ సంతకాల సేకరణ చేసిన వ్యక్తి నుండి ఇలాంటి శవ రాజకీయాలు వచ్చాయన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల వారిగా రాజకీయాలు చేయడంతోనే మీకు 11 సీట్లు ఇచ్చి ప్రజలు స్వస్తి పలికారని చెప్పారు. ఇప్పుడు కూడా అటువంటి శవ, కుల రాజకీయాలు చేయాలనుకుంటే భవిష్యత్లో మీ పార్టీ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పిఏసిఎస్ డైరెక్టర్ రేగుబళ్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సమస్యను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా..!

- హైడ్రో పవర్ ప్రాజెక్ట్ బాధితులకు సంఘీభావం తెలిపిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు పడాల్





**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 22** అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం, బూర్జ పంచాయతీ, మజ్జివలస గ్రామంలో ఈరోజు హుకుంపేట జనసేన పార్టీ మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ సందర్శించారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు మజ్జి కృష్ణంరాజు, పరశురామ్, బుద్దు మరియు బూర్జ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొని వారు సుమారుగా మూడు నెలలుగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కి వ్యతిరేకంగా పోరాడుతున్నా పట్టించుకునే నాధుడే లేడు అని వారు వాపోయారు. మమ్మల్ని కనీసం మీరైనా ఆడుకోవాలని మా సమస్యను ఉప ముఖ్యమంత్రి. దృష్టిలో పెట్టాలని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మీ సమస్యలు వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లేలా కృషి చేస్తామని అయన అన్నారు

కార్యక్రమంలో హుకుంపేట మండల కార్యదర్శి డుంబేరి చిరంజీవి, సంయుక్త కార్యదర్శి జన్ని లింగన్న, పట్టం పంచాయతీ ఇంచార్జ్ కిల్లో రమేష్, పంచాయతీ ప్రధాన కార్యదర్శి రమేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# లోతేరు బాలుర వసతి గృహంలో రెండేళ్లుగా కొనసాగుతున్న డిప్యూటీ వార్డెన్.

## పాఠశాల యాజమాన్యం ప్రోత్సహం... స్థానిక అధికారులు అండదండాలు..

**(అనంతగిరి,) అరకులోయ అక్టోబర్ 22 పెన్ పవర్,** అరకులోయ మండలం లోతేరు గ్రామపంచాయతీ కేంద్రంలో గిరిజన ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో రెండేళ్లుగా కొనసాగుతున్న డిప్యూటీ వార్డెన్. లోతేరు డిప్యూటీ వార్డెన్ కు కాళపరిమితి లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. రెండేళ్లగా డిప్యూటీ వార్డెన్ గా ఉంటూ ఇష్ట రాజ్యాంగ మెనూ అమలు చేస్తున్నారనే ఆరోపణలు ఇక్కడ గతం లో ఆరోపణలు ఉన్నాయి. గత సంవత్సరంలో అతని పై అనేక ఫిర్యాదులు ఆరోపణలు ఉన్న డిప్యూటీ వార్డెన్ మార్పుపై విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, విద్యార్థుల తల్లితండ్రుల ఆరోపిస్తున్నారు. డిప్యూటీ వార్డెన్ల కు ఏడాది పాటే కాల పరిమితి ఉంటుందని, ఏడాది పూర్తి కగానే మరొక డిప్యూటీ వార్డెన్ బాధ్యతలు తీసుకుంటారని, అలా కాకుండా హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా కొనసాగించడం ఎంతవరకు సమంజమని పాఠశాల ప్రధానోపాధ్యాయుని తో మమేకమై డిప్యూటీ వార్డెన్ బాధ్యతలు తీసుకొని పెత్తనం చెలాయిస్తున్నట్లు పుకార్లు ఉన్నాయని, పాత్రికేయుల విలువ తెలియని హిందీ ఉపాధ్యాయుడిని పక్కనపెట్టికొని పాఠశాలలో తనిఖీ చేయటానికి వచ్చిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను దుర్భాసలాడుతూ ఎక్కడ ఫిర్యాదు చేసిన చేసుకోవచ్చని మాకు నచ్చినట్టుగా విద్యార్థులకు మెనూ పెడతామని హిందీ ఉపాధ్యాయుడు కించపరిచే లా అవగాహన లేని మాటలతో మాట్లాడిన తీరు పాఠశాల మంచి పేరును అవమానపరిచినట్లు ఉందని, అటువంటి ఉపాధ్యాయులు ఉండడంతో పాఠశాలకు ఉన్నత పేరు పడిపోతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు కొంతమంది చెప్పుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. తక్షణమే గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు విద్యార్థులకు పూర్తిస్థాయిలో మెనూ అమలు చేసే హాస్టల్ వెల్ఫేర్ అధికారిని, లేదా డిప్యూటీ వార్డెన్ నియమించాలని,



పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తపరిచారు. పాఠశాల పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉండవని, గత ఏడాది డిప్యూటీ వార్డెన్ గా బాధ్యతలు నిర్వహించిన డిప్యూటీ వార్డెన్ పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. లోతేరు ఆశ్రమ పాఠశాలలో సుమారు 110 మంది విద్యార్థులు ఉన్నారని, వారిలో ఎప్పుడు ఒక రోజు సెలవు వచ్చిన కనీసం వసతి గృహంలో 25 మంది కూడా ఉండరని, పాఠశాల యాజమాన్యం డిప్యూటీ వార్డెన్ నిర్లక్ష్యం కారణంగానే లోతేరు పాఠశాలలో విద్య ఉత్తీర్ణత శాతం ప్రతిసారి తగ్గిపోతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. తక్షణమే డిప్యూటీ వార్డెన్ ను బదిలీ చేయాలని, పాత్రికేయుల పై దుర్భాషలాడిన పాఠశాలలో హిందీ ఉపాధ్యాయిని పై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలుపుచున్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం, భద్రతలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు





**ఐటీడీఏ పీఓ శ్రీమతి తిరుమణి శ్రీ పూజ**

**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 22:** పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ తిరుమణి శ్రీ పూజ కఠినంగా హెచ్చరించారు. ఇటీవల వరుసగా నమోదైన ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, పిల్లలు అదృశ్యమైన సంఘటనల నేపథ్యంలో లోపాలను సరిదిద్దేందుకు బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్స్, ఏటీడబ్ల్యూ, ఎంఈఓలతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.

ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం ప్రాథమిక బాధ్యత అని పునరుద్ఘాటించారు. "అడ్వర్స్ న్యూస్ అవుతుందేమోనని లేదా ఉన్నతాధికారుల నుంచి మందలింపులు వస్తాయని భయపడి ఆరోగ్య సమస్యలను దాచకుండా ఆరోగ్య సమస్యలు తీవ్రం కాకుండా నిరోధించడమే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ?జిల్లాలో పోషకాహార లోపం కారణంగా ఇన్ఫెక్షన్లు వేగంగా వస్తాయని, ఈ నేపథ్యంలో సిక్ బోర్డర్స్ రిపోర్ట్ను చురుకుగా నిర్వహించాలని ఆదేశించారు. హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన విద్యార్థి నేరుగా ఇంటికి వెళ్లకూడదు. అనారోగ్యం తగ్గిన తర్వాత కూడా సెప్సిస్ వంటి తీవ్రమైన సమస్యలు రాకుండా నిరోధించడానికి, పది రోజుల పాటు టీచర్ పర్యవేక్షణలో ఉండేందుకు పాఠశాలకు తిరిగి రావాలి.

విద్యార్థులను ఆసుపత్రులకు (కేజీహెచ్ వంటి పెద్ద ఆసుపత్రులకు) పంపినప్పుడు, పేరెంట్స్ భయపడే అవకాశం ఉన్నందున, టీచర్లు తప్పనిసరిగా పిల్లలతో తోడుగా ఉండి, వారికి ధైర్యం చెప్పి వ్యక్తిగత శ్రద్ధ (పర్సనల్ కేర్) అందించాలని ఆదేశించారు.

ప్రాజెక్ట్ అధికారి దసరా సెలవుల తర్వాత పాఠశాలల్లో హెల్త్ చెకప్స్ వివరాలు, హెల్త్ కార్డ్స్ నిర్వహణను ఆరా తీశారు. ప్రతి విద్యార్థికి హెల్త్ బుక్ (రికార్డు) తప్పక మైంటైన్ చేయాలని సూచించారు. ?పాఠశాలల్లో శానిటేషన్, క్లోరినేషన్ ప్రక్రియలను, అలాగే గోడౌన్స్, వంటశాలల పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

విద్యార్థుల భద్రత కోసం ఇన్ అండ్ అవుట్ రిజిస్టర్ మరియు సందర్శకుల రిజిస్టర్ నిర్వహణ తప్పనిసరి. అత్యవసర పరిస్థితుల్లో కూడా విద్యార్థులు టీచర్ తోడుతో మాత్రమే బయటకు వెళ్లాలి. ఏ చిన్న సమస్య ఉన్నా, ఫర్దర్ అసిస్టెన్స్ అవసరమైనా, ఉన్నతాధికారులకు తక్షణమే తెలియజేయాలి. మెసేజ్‌లు పెట్టి స్పామ్ చేసినా పర్లేదు,

ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ కే సాహిత్, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పి.బి.కె. పరిమళ, 11 మండలాల ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్స్, ఏటీడబ్ల్యూఎస్ తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డ్ లో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం





**కూర్మన్నపాలెం : పెన్ పవర్, అక్టోబర్ 22:**పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో అప్పికొండ చెట్టిబలిజి వీధిలో సామాజిక భవనం నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వార్డ్ అభివృద్ధిలో భాగంగా అప్పికొండ చెట్టిబలిజ వీధిలో సామాజిక భవనం నిర్మాణం కొరకు జీవీఎంసీ నిధులతో నిర్మాణం చేస్తున్నామని, చేస్తున్న పనులలో నాణ్యత పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్కు

సూచించారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, విశ్వేశ్వరరావు, జాన్ రమేష్, సుందర్ సునీల్, బంగారు రాజు, ఏఈ మహాలక్ష్మి, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొట్టిన బొలెరో - మహిళా వృద్ధురాలి మృతి, 11 మందికి గాయాలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 22:**అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ పంచాయతీ రింతాడ ఊబపాలెం నేషనల్ హైవే రోడ్డులో కూరగాయలతో వస్తున్న ఆటో రోడ్డు పక్కకి ఆపే ప్రయత్నంలో ఆటో లోని కూరగాయల కోసం ఒకేసారి మహిళలు ఆటో పైకి వెళ్లడంతో వెనకనుంచి వేగం గా వస్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఒక మహిళ వృద్ధురాలు తులసి 60 సంవత్సరాల మృతి చెందగా,గణపతి(30), మోహన్ రావు(55)ఇద్దరికి కాలు విరిగాయి.మరో తొమ్మిదిమంది స్వల్పంగా గాయపడ్డారు.ఈ ఘటన గూడెం కొత్త వీధి మండలం రింతాడ మాలీ వీధి గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ చిత్తమామిడి గ్రామానికి చెందిన ఒక ఆటోలో రైతులు పండించిన





కూరగాయలను చింతపల్లి వారపు సంతకు తరలిస్తున్నారు.రింతాడ మాలీ వీధి గ్రామంలో మరికొందరు రైతులు కూరగాయలు ఎక్కిస్తున్న సమయంలో ఆర్ వి నగర్ శాంతి సాధన పాఠశాలకు చెందిన బొలెరా వాహనం వేగంగా వచ్చి ఆటోకు బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న 12 మందిలో తులసి (60) తో పాటు గణపతి (30), మోహనరావు (55)లకు కాలులు విరిగాయి.గోవర్దన్ (30),పాంగి కొమ్ములు,గుంట ముకుంద్,కిలో బుజ్జిబాబు తదితర తొమ్మిదిమంది స్వల్పంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగ్రాతులను గ్రామస్తులు సంఘట స్థలం నుంచి హుటాహుటిన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి ఆటోలో తరలించడం జరిింది. కళ్ళు విరిగిన వారిని మెరుగైన వైద్య సేవల కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా ప్రమాదఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటనపై గూడెం కొత్త వీధి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో లబ్బూరు ఏకలవ్యలో అధికారుల సందర్శన

- నీటి సమస్య పరిష్కారానికి 40 లక్షల రూపాయల కేటాయింపుకు ప్రతిపాదన.
- నీటి సమస్య పరిష్కరించకపోతే విద్యార్థులకు తమతమ ఇంట్లోకి తీసుకువెళ్లి పోతామన్న తల్లిదండ్రులు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 22.**మండలంలో గల జోలపుట్టు పంచాయితీ, లబ్బూరు ఏకలవ్య పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా ఆర్డబ్ల్యూఎస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు బుధవారం సందర్శించారు. ఏకలవ్యలో నీటిని అందించుటకు నీటి వనరులను జిల్లా అధికారులు పరిశీలించారు. నీటి సమస్య పరిష్కరించడానికి 40 లక్షల రూపాయలు నిధులు కేటాయించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదన చేస్తున్నట్లు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు తెలిపారు. ఏకలవ్య నిమిత్తం జిల్లా పరిషత్ నిధులనుండి రెండు బోర్లు ఏర్పాటుకు జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర నిధులు కేటాయిస్తున్నట్లు వైసిపి నేత అరబీరు జగబంధు తెలిపారు. పాఠశాల సందర్శనకు వచ్చిన అధికారులతో పాఠశాల ఎస్ఎంసి కమిటీ సభ్యులు కలిసి తక్షణమే ఏకలవ్య నీటి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల తరలింపు నుండి నీటి సమస్య పరిష్కారానికి అనేకమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే తమ పిల్లలకు పాఠశాల నుంచి తమ తమ గ్రామాలకు తీసుకువెళ్తామని తీర్మానించుకున్నట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తెలిపారు. అయితే లబ్బూరు ఏకలవ్య నీటి సమస్యపై గతంలో అనేక వార్త కథనాలు ప్రచురితమైన సంగతి గమనార్హం. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ సునీల్ కుమార్, జేఈ రాజేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈఈ రాము, వర్కింగ్ ఇన్స్పెక్టర్ మల్లేష్, వైసిపి నేత అరబీరు జగబంధు, మకరం పంచాయతీ మాజీ సర్పంచ్ పరశురాం, మాజీ సర్పంచ్ రామస్వామి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రామదాసు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమానికి ఏర్పాట్లు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ అక్టోబర్ 22:**గూడెం కొత్తవీధి మండలకేంద్రంలో ఈ నెల 25వ తేదీ శనివారం నాడు "ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్" కార్యశాల కార్యక్రమం నిర్వహించనున్నట్టు బీజేపీ మండలాధ్యక్షుడు కాకూరి శేఖర్,ఎంపీటీసీ, బీజేపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రిమల రాజేశ్వరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ అధ్యక్షురాలు మఠం శాంత కుమారి, రాష్ట్ర ట్రైఫెడ్ డైరెక్టర్ కృష్ణరావు, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు పాంగి రాజారావు హాజరుకానున్నారు. కార్యక్రమంలో స్వయం సమృద్ధి, గ్రామాభివృద్ధి, స్థానిక ఉత్పత్తుల ప్రోత్సాహంపై అవగాహన కల్పించనున్నారు. అనంతరం గూడెం కొత్తవీధి మండలంలో జరుగుతున్న ప్రధానమంత్రి గృహ నిర్మాణాల పనితీరును పరిశీలిస్తారని నిర్వాహకులు తెలిపారు. అలాగే, మండలంలో ప్రధానమంత్రి ఇళ్ల సమస్యలు, రహదారి సమస్యల వంటి అంశాలను జిల్లా అధ్యక్షురాలికి నేరుగా వినతులు సమర్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోండ్ల చిరంజీవి, చల్లంగి అచ్యుత్, బూడిద పెద్దబ్బాయి, బూడిద దారలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మండలకాల మహా అన్నదానోత్సవం ప్రారంభం

**అన్నదానమే మహాదానం: రైల్వే డిఆర్ఎం లలిత్ బోహ్రా**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 22** :"అన్ని దానాల్లో అన్నదానం అత్యుత్తమమైనది" అని విశాఖపట్నం రైల్వే డిఆర్ఎం లలిత్ బోహ్రా పేర్కొన్నారు. అల్లిపురం వైర్లెస్ కాలనీలోని శ్రీ కోదండరామాలయం ప్రాంగణంలో శ్రీహరి హరా త్మజ అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలకాల మహా అన్నదానోత్సవం బుధవా రం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లలిత్ బోహ్రా భక్తు లకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. తరు వాత మాట్లాడుతూ దీక్షలో ఉన్న మాలధారు లకు పరిశుభ్రంగా, ప్రేమతో అన్నదానం చేయడం నిజమైన సేవ అని అన్నారు. ట్రస్ట్ అధ్యక్షులు, గురుస్వామి కె. రమణమూర్తి మాట్లాడుతూ, శ్రీ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ 1 వరకు ప్రతి రోజు స్వాము లకు శుద్ధమైన, రుచికరమైన భోజనం అందించే సంకల్పం చేశాం" అని తెలిపారు. మొదటి రోజున వెయ్యి మందికి పైగా స్వాములకు అన్నప్రసాదం వడ్డించామని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 2000 దాకా పెరుగుతుందని వెల్ల డించారు. అలాగే డిసెంబర్ 4వ తేదీ గురువారం నాడు శబరిమల యాత్రను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు వస్తురూపేణ గానీ, ధనరూపేణ గానీ ఈ మహాదానంలో భాగస్వా ములు కావాలని కోరారు. విరాళాలు శ్రీహరి హరాత్మజ అన్నదాన చారిటబుల్ ట్రస్ట్, విశాఖ పట్నం పేరుతో సమర్పించి రసీదు పొందవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కోదండరామాలయ కమిటీ అధ్యక్షులు కే. కోటేశ్వరరావు, ట్రస్ట్ వ్యవస్థా పకులు గురుస్వామి కడగల శ్రీను, ఆలయ కార్యదర్శులు కే. సుబ్రహ్మణ్యం, కే. శ్రీనివాస్, సభ్యులు కోరాడ అప్పారావు, రామకృష్ణారెడ్డి, పి. అవతార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తర్లువాడ అభివృద్ధితో ఆనందపురం కూటమి విజయభేరీ మోగించాలి-గంటా శ్రీనివాసరావు





**భీమిలి, పెన్ పవర్, అక్టోబర్ 22** :రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆనందపురం మండలం నుంచి కూటమి అభ్యర్థులు ప్రతీ స్థా నం గెలిచి ఘన విజయం సాధించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చా రు. ఆనందపురం టీడీపీ కొత్త కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పార్టీ కార్యకర్తలకు ఉత్సాహం నింపారు. తర్లువాడలో జరిగిన సభలో మాట్లాడుతూ గంటా తెలిపారు అసెంబ్లీ ఎన్నికల్లో 26 పంచాయతీల్లోనూ నాకు మెజారిటీ ఇచ్చినట్లే ఈసారి ప్రతి స్థానంలో కూటమి జెండా ఎగరాలి. పదవి అనేది ప్రతిష్ట కాదు, బాధ్యత. టీడీపీ, జనసేన, బీజేపీ ఒకే కుటుంబం. వర్గాలు, విభేదాలు పక్కన పెట్టి సమష్టిగా పనిచేయాలి అన్నారు. 2014-19 మధ్య కాలంలో మంత్రిగా రూ. 4,700 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి సాధించానని గుర్తుచేసి న గంటా,93 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజల కు అభివృద్ధి రూపంలో కానుక ఇస్తూ రుణం తీర్చుకుంటాను" అన్నారు. తర్లువాడకు ప్రపంచ గుర్తింపు గూగుల్ డేటా సెంటర్ రాకతో తర్లువాడ పేరు ప్రపంచమంతా మార్మో గుతుందన్నారు. "భూములు ఇచ్చిన రైతులు సంతోషంగా ఉండేలా చూస్తాం. అవసరమైతే ప్రభుత్వ పాలసీ మార్చడానికి కూడా సిద్ధం. సీఎం చంద్రబాబు స్వయంగా తర్లువాడ పరిహా రం అంశంపై సానుకూల నిర్ణయం తీసుకున్నా రు, అని చెప్పారు. గూగుల్ ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం, ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు ఇవ్వను న్నట్లు హామీ ఇచ్చారు. గంభీరం ఐఐఎం భూసేకరణ మోడల్ దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, సిఫీ, సత్వా వంటి ప్రముఖ కంపెనీల రాకతో విశాఖపట్నం త్వరలో ఐటీ హబ్గా రూపాంతరం చెందుతుందని అన్నారు. ప్రజలను మోసం చేసిన వైసీపీ సంక్షేమం అందించే కూటమి వైసీపీ ప్రభుత్వం ప్రతి పథకాన్ని షరతులతో ప్రజలపై భారమయ్యేలా మార్చిందని మండిపడ్డ ఆయన, కూటమి ప్రభుత్వం షరతులు లేని సంక్షేమాన్ని అందిస్తుంది. పెన్షన్ నుంచి తల్లికి వందనం వరకూ ప్రజల ఆశలు తీర్చేలా వ్యవస్థ ఉండబోతుంది" అని అన్నారు. అంతకుముందు ఆనందపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి తర్లువాడ జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తర్లువాడ సర్పంచ్ బి.ఆర్. బి. నాయుడు అధ్యక్షత వహించారు. ఆనంద పురం, భీమిలి, పద్మనాభం మండల టీడీపీ అధ్యక్షులు తాత్రాజు అప్పారావు, కోరాడ రమణ, సరగడ అప్పారావు, కూటమి నాయ కులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పుడు, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య రక్షణ దిశగా ఫుడ్ సేఫ్టీ విభాగం బలోపేతానికి కృషి రఘురామ కృష్ణరాజు

**విశాఖలో ప్రాంతీయ ల్యాబరేటరీ ప్రారంభం సిబ్బంది నియామకానికి చర్యలు వేగవంతం**





**విశాఖ దక్షిణం ,పెన్ పవర్, అక్టోబర్ 22:** రాష్ట్ర ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు తెలిపారు. బుధవారం విశాఖపట్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో జరిగిన సమీక్ష అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఫుడ్ సేఫ్టీ విభాగం ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో ప్రజారోగ్య పరిరక్షణకు ఇది కీలకమని ఆయన అన్నారు. "ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను బలోపేతం చేసి రాష్ట్ర ర్యాంకును మెరుగుపరచేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం,". అని తెలిపారు.

పస్తుతం రాష్ట్రంలో 500 మంది సిబ్బంది అవసరమున్నప్పటికీ, కేవలం 25 శాతం సిబ్బం దే పనిచేస్తున్నారని రఘురామ వివరించారు. రాష్ట్ర విభజన తర్వాత ల్యాబరేటరీల సంఖ్య తగ్గిపోవడంతో నాలుగు ల్యాబ్లు ఇంకా పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించలే దని తెలిపారు. వాటిని యుద్ధప్రాతిపదికన ఆపరేషన్లోకి తెచ్చేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విశాఖలో రీజనల్ ల్యాబ్ త్వరలో ఫుడ్ కల్తీ పరీక్షల కోసం అత్యా ధునిక ల్యాబ్ సదుపాయాలను విశాఖపట్నంలో అందుబాటులోకి తెస్తాం. నవంబర్ తొలి వారం లో రీజనల్ ల్యాబరేటరీ ప్రారంభం కానుంది. సిబ్బంది నియామక ప్రక్రియపై కలెక్టర్తో చర్చించాం,అని తెలిపారు. రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్లో ప్రస్తుతం 29వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ను వచ్చే ఏడాదిలో 15వ స్థానానికి, ఆపై టాప్%-%5లోకి తీసుకురావడమే కమిటీ లక్ష్యమని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయా ల సిబ్బందిలో అర్హులైన వారిని ఈ విభాగంలో నియమించేందుకు చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హీమోఫీలియా చికిత్సకు సదుపాయాల మెరుగుదలహీమోఫీలియా రోగులకు చికిత్స అందించడంలో ఉన్న ఇబ్బం దులను గుర్తించి, కేజీహెచ్లో అవసరమైన సదుపాయాలను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించినట్లు రఘురామ తెలిపారు. "ప్ర భుత్వం ఉచితంగా అందిస్తున్న ఆర్.8, ఆర్.9 ఇంజెక్షన్లు, మోనోక్లోనల్ యాంటీబయోటిక్స్ వంటి ఔషధాలను సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని సూచించాం," అన్నారు. విశాఖ అంతర్జాతీయ వేదికగా ఎదుగుతున్న నేపథ్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి పిటిషన్ల కమిటీ సమావేశాలను ఇక్కడే నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నామని రఘురామ కృష్ణరాజు వెల్లడించారు.

మీడియా సూచనలకు ఆహ్వానం

"ఆహార కల్తీ నివారణ, ఫుడ్ సేఫ్టీ బలోపేతం దిశగా మీడియా ప్రతినిధులు తమ సూచనలు అందిస్తే, వాటిని అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తాం," అని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఫుడ్ సేఫ్టీ అవగాహన కరపత్రాలను విడుదల చేశారు.

# 41 కేజీల గంజాయి పట్టివేత - ఒకరు అరెస్ట్



రూ. 80 వేల నగదు, కారు స్వాధీనం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి పోలీసులు అక్రమ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో వారు నిర్వహించిన ఓ ఆపరేషన్లో 41 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒకరిని అరెస్ట్ చేశారు. దేరాల జంక్షన్ వద్ద వాహన తనిఖీలు జరుగుతున్న సమయంలో, పోలీసులు అనుమానాస్పదంగా వెళ్తున్న ఏపీ 39 కెఎం 4224 నంబరు గల కారు ను ఆపి తనిఖీ చేశారు. ఆ కారులో బస్తాల్లో నింపిన 41 కేజీల గంజాయి లభ్యమైంది. దీనితోపాటు, నిందితుడైన కలిదిండి నూకరాజు (తండ్రి: శ్రీనివాసరావు), దారకొండ గ్రామానికి చెందినవాడు గంజాయిని మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. అతని వద్ద నుంచి రూ. 80 వేల నగదు, మొబైల్ ఫోన్, కారు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ను గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు విజయవంతంగా నిర్వహించారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ, "అల్లూరి జిల్లాలో గంజాయి రవాణా ముఠాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. చట్టం ఉల్లంఘించిన వారిని ఉపేక్షించం. మరిన్ని నిందితులపై దర్యాప్తు కొనసాగుతోంది," అని హెచ్చరించారు. అరెస్టు చేసిన నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**2024 లో ఇచ్చిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి .**

**సిఐటియు .**

**అరకులోయ పెన్ పవర్ 22:**2024 నవంబర్లో ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు నెలకు 18 600 వేతనం ఇవ్వాలని జీవోలో ఉన్న సంబంధిత కాంట్రాక్టర్ అమలు చేయకుండా మోసం చేశాడని తక్షణం జీవో ప్రకారం వేతనం చెల్లించి ఏరియల్ చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ మేరకు బుధవారం యూనియన్ పిలుపుమేరకు అరకులోయ ఏరియా ఆసుపత్రి ముందు శానిటేషన్ కార్మికులు సమ్మె చేపట్టారు ఉదయం నుంచి విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు జిల్లా సహాయ కార్యదర్శి భగత్ రామ్ , ప్రభుత్వ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రఘు మాట్లాడుతూ కాంట్రాక్టర్ కి, ఉన్నత అధికారులకి స్థానిక ఎమ్మెల్యేలకి సమాచారం ఇచ్చామని అంతకుముందు సమ్మె నోటీసు సంబంధిత కాంట్రాక్టర్ కి అధికారులకి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్మికులు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. చట్ట ప్రకారం 9 జాతీయ సెలవులు ఇవ్వాలని, మహిళలకు జీతంతో కూడిన మేటర్నిటీ లీవ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలు సకాలంలో రావడంలేదని ప్రతినెల 5వ తారీఖున వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తగా జాయిన్ అయిన వారికి పీఎఫ్ సౌకర్యం కల్పించాలని పాతవారికి పిఎఫ్ సమస్య ఉందని తక్షణం దాని పరిష్కరించాలని అన్నారు. కార్మికులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాలు తక్షణం చెల్లించాలని తెలిపారు. డ్యూటీ చార్ట్ ఏర్పాటు చేసి పని భారం తగ్గించాలని అన్నారు. అర్హులైన కార్మికులకు సూపర్వైజర్ ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు తక్షణం



కాంట్రాక్టర్ యూనియన్ నాయకులతో చర్చించి పరిష్కరించాలని లేకుంటే సమ్మెను వివిధ రూపాల్లో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ద్రౌపతి, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# జనవాణి వేదికగా ప్రజలకు న్యాయం





◆ సాధిఖానా లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 22 :**దక్షిణ నియోజకవర్గం 39వ వార్డు సాధిఖానా వద్ద ఈరోజు నిర్వహించిన జనవాణి (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ప్రజల సమస్యల ను నేరుగా వినటానికి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టేందుకు ఈ కార్యక్రమం వేదికైంది. స్థానిక కార్పొరేటర్ సాదిక్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్య లో ప్రజలు హాజరయ్యారు. ప్రజలు తమ సమస్యలను, వినతులను ఎమ్మెల్యేకు సమ ర్పించగా, కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించబడ్డాయి. పరిష్కారం అవసరమైన ఇతర అంశాలపై సంబంధిత అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు గత ప్రభుత్వ కాలంలో ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవించారు. కానీ ఇప్పుడు మా కూటమి ప్రభుత్వం ప్రజల సమ స్యలను నేరుగా వినిపించి, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంది. ప్రజల వద్దకు వెళ్లి వారి సమ స్యలను తెలుసు కోవడం ఎమ్మెల్యేగా నాకు సంతోషాన్ని ఇస్తోంది. ప్రజల సంక్షేమమే మా ధ్యేయం" అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా సంక్షేమం ప్రధాన ప్రాధా న్యంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. "ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పాలనను సజావుగా కొనసాగించేందుకు కృషి చేస్తాం అని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీమతి కొల్లి సింహాచలం, వివిధ విభాగాల అధికారులు, కార్పొరేటర్లు, సీనియర్ నాయ కులు, జీవీఎంసీ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్, ఎలక్ట్రికల్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రింతాడ రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన వైసీపీ నాయకులు





బాధిత కుటుంబానికి మద్దతుగా పార్టీ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామం మాలివీధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై బాధను వ్యక్తం చేస్తూ, గాయపడినవారిని పరామర్శించేందుకు జీకే వీధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ వైసిపి నాయకులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదంలో కిల్లో తులసమ్మ ప్రాణాలు కోల్పోయిన విషయం చాలా విషాదకరమని ఆయన తెలిపారు. బాధిత కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలుగా మద్దతుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన వారికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరామర్శ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. వారిలో రింతాడా ఉప సర్పంచ్ మడపాల సోమేశ్ కుమార్,రింతాడా సూపర్ సర్పంచ్ బొబ్బిలి వెంకటరావు,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు,ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, వైసీపీ నాయకులు పాతూను లక్ష్మణ్,అరడ సత్తి బాబు,సీందేరి కర్రయ్య, కాకరి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## జి.మాడుగుల గ్రామంలో భారీ అంబలం పూజ





**పెన్ పవర్ జి. మాడుగుల అల్లూరిసీతారామరాజు జిల్లా అక్టోబర్ (22)** జి.మాడుగుల గ్రామంలో శ్రీ హరి హరి పుత్ర అయ్యప్ప పీఠకం స్వామిలా ఆధ్వర్యంలో భారీ అంబలం పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం కు అల్లూరి జిల్లా లో ఉన్నటువంటి వివిధ మండల పీఠలా నుంచి స్వామిలు తరలివచ్చారు. చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొని అంబలం పూజ వీక్షించారు.

## ఇసుక కొండపై శ్రీ సత్యనారాయణ వ్రతం

ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతుల భక్తి ప్రదర్శన





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 22 :**దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు ఇసుక కొండపై వేంచేసిన శ్రీ శ్రీ శ్రీ రమా సహిత శ్రీ సత్యనారా యణ స్వామి వారి వ్రత పూజా కార్యక్రమంలో భక్తిపూర్వకంగా పాల్గొన్నారు. గణపతి పూజతో ప్రారంభమైన ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు వైదిక మంత్రోచ్చరణల మధ్య వ్రత క్రతువును ఘనంగా నిర్వహించారు. స్వామివా రి వ్రతం ప్రాధాన్యత, దాని పావనత గురించి అర్చకులు వివరిస్తూ, పురాణాల్లోని ముఖ్య మైన కథలను పాల్గొన్న భక్తులకు వివరించారు. తరువాత ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు ఆలయ గర్భాలయంలో రమాదేవి సమేత సత్యనారాయణ స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఈవో, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్లు, కూటమి నాయకులు, భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## విద్యుత్ కార్మికులను సంస్థల్లో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

◆ నవంబర్ 20 వ తేదీన చలో రాజధాని జయప్రదం చేయండి.
◆ సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 22.** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలు విలీనం చేసి రెగ్యులర్ చేయాలని మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో జిల్లా డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ అధికారి వేణుగోపాల్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించినట్లు సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, గిరిజన సంఘ మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ..విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల్ని సంస్థల్లో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు అందరికీ ఒకే క్యాడర్ ఒకే వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న నాన్ రెగ్యులర్ ఉద్యోగులందరిని అన్లిమిటెడ్ వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. కోటి రూపాయలు ఇన్సూరెన్స్ తక్షణమే కల్పించలాని, విద్యుత్ కార్మికులకు రిటర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ఇవ్వాలని, జేఎల్ ఎం- గ్రేట్ 2 ఉద్యోగులకి ఏపీ ఎస్సీబీ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలన్నారు. జెన్కో ట్రాన్స్కో డిస్కంలో ప్రైవేటీకరణ విధానాలు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ బి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 13 వ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో సఖి సురక్ష

◆ ఉచిత వైద్య పరీక్షలకు తరలివచ్చిన మహిళలు





**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం 22:**జీవీఎంసీ జోన్ 2 పరిధి 13వ వార్డు ఆరిలోవ కాలనీ లాస్ట్ బస్టాప్ దగ్గర గల జీవీఎంసీ కళ్యాణమండపంలో మెప్మా ఆధ్వర్యంలో సఖి సురక్ష మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు. వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సఖి సురక్ష కార్యక్రమం ద్వారా మహిళలకు దీర్ఘకాలిక వ్యాధులు రక్తపోటు మధుమేహం థైరాయిడ్ కొలెస్ట్రాల్ గుండు జబ్బులు ప్రమాదం రక్తహీనత మహిళలు ప్రత్యేక క్యాన్సర్లు (రొమ్ము గర్భాశయం నోటి క్యాన్సర్లు ముందస్తు గుర్తింపు), పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. సుమారు 300 మంది మహిళలు వైద్య ఉచిత వైద్య పరీక్షలను ఉపయోగించుకున్నారు

ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీరామ్.సిఓ అప్పలకొండ. మెప్మా వైద్య సిబ్బంది.వార్డు ఆర్పీలు,కూటమి నాయకులు పోత్రకొండధర్మారావు,సత్యం ఒమ్మి అప్పలరాజు, బుడుమూరి గోవింద్, ఏడువాక సన్యాసిరావు, జనసేన పార్టీ అధ్యక్షులు నీలి పైడిరాజు, బిజెపి నాయకులు వడ్డీ నాగరాజు.బాలస్వామి సురేష్.మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి,వడిసెల శ్రీను, జక్కన్న,కొండల రాజు, ఆనందరావు,భైరవుడు, వెంకటేష్ శ్రీను ప్రసాద్, పైడ్రాజు,పీరుబాబు,గణపతి, దాలినాయుడు,అప్పారావు, పుష్ప,లక్ష్మీ,దేవి,వార్డు అర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై గోదాము ఇంచార్జిగా వెంగడ రవికుమార్ బాధ్యతలు

◆ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళతానన్నా ఇంచార్జ్ రవికుమార్.
◆ ముంచంగిపుట్టు తహసిల్దార్ శంకర్రావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 22.**మండల సివిల్ సప్లై గోదాము ఇంచార్జిగా వెంగడ రవికుమార్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ శంకర్ రావు మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో జిసిసీ గోదాము ఇంచార్జిగా ఉన్న రామమూర్తి నుండి రెవిన్యూ శాఖ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వెంగడ రవికుమార్ కు సివిల్ సప్లై గోదాము ఇన్చార్జిగా పదవి బాధ్యతలు తీసుకున్నారని ఆయన అన్నారు. ఎట్టి పరిస్థితులలో నిత్యవసర సరుకులు ప్రతినెల 15వ తేదీ లోపు ప్రతి ఒక్కరికి నిర్లక్ష్యం లేకుండా అందజేయాలని ఆయన అన్నారు. అనంతరం నూతన సివిల్ సప్లై గోదాము ఇంచార్జి రవికుమార్ మాట్లాడుతూ.. గతంలో పెందుర్తిలో సివిల్ సప్లై ఇన్చార్జి గోదాముగా చేసిన అనుభవం ఉందని, ఎక్కడ ఇటువంటి అవకతవకలు చోటు లేకుండా ప్రతి రేషన్ లబ్ధిదారులకు ప్రతి నెల అందవలసిన సరుకులను అందే విధంగా ప్రత్యేక చొరవ తీసు కుంటానన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, టిడిపి నేతలు జి రామ్మూర్తి, కే బలరాం, ఏ తిరుపతిరావు, వైసీపీ నేతలు నానిబాబు, వి సుభాష్ చంద్ర, సిహెచ్ పాపారావు, బిజెపి నాయకులు వి లక్ష్మణరావు, కే సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి సింహాచలం, వీఆర్వో సిహెచ్ రమేష్, సేల్స్ మెన్లు హనుమంతరావు, ప్రసాద్, జిసిసి సిబ్బంది, రెవిన్యూ శాఖ, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ ఏరియా ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె

◆ అరకొర జీతంలో కోత
◆ సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్యపడాల్



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 22:-**చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేసే వరకు సమ్మె ఆగదని సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ ఆసుపత్రి యాజమాన్యాలకు కాంట్రాక్టర్ హెచ్చరించారు, గత 20 రోజుల క్రితం సంబంధిత ప్రాంతీయ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ద్వారా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కనీసం సమస్య పరిష్కారం ముందుకు రాలేదని మండపడ్డారు, గతం లేని పరిస్థితుల్లోనే సమ్మెకు దిగడం జరిగిందని తెలియజేశారు, ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఇచ్చే జీతాల్లో భారీ కోత విధిస్తున్నారని 2024 అక్టోబర్లో పెరిగిన రేట్లు ప్రకారం కనీసం 18,600 ఇవ్వాలని అయినా 11000 మాత్రమే ఇస్తున్నారని మంటపడ్డారు రోజు ఏ పని చేయాలో నేటి వరకు క్యాలెండర్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు,డి. రామారావు, డి.ఈశ్వరావు, డి, గిరిబాబు,గిరి, రాములమ్మ. గున్నమ్మ,గంగమ్మ, సింహచలం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కులకై ఐద్వా పోరాటం.

- జాతీయ కమిటీ కోశాధికారి ఎస్. పుణ్యవతి .




**అరకులోయ పెన్ పవర్ 22:**గిరిజన ప్రాంతంలో ఆదివాసి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు అరకులోయలో బుధవారం పిలుపునిచ్చారు. ఈ మేరకు అరకు వ్యాలీ గిరిజన సంఘం భవనంలో రెండు రోజులు పాటు మహిళా సంఘం జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరయ్యి ఆమె మాట్లాడారు. కార్పొరేట్ కంపెనీలు గిరిజన ప్రాంతంలో చొరబడి హక్కులు చట్టాన్ని ఉల్లంఘించి సంపదను కొల్లగొట్టాలని ఆలోచనతో ఉన్నారని వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో తెలుగుదేశం రెండు పార్టీలు కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నారని దీన్ని గమనించాలని అన్నారు మహిళ సమానత్వంకై పోరాడాలని అన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐద్వా పోరాడుతుందని తెలిపారు మహిళలు ప్రశ్నించే తత్వం అలమరుచుకోవాలని అన్నారు. మహిళలు హక్కులు చట్టాలు తెలుసుకోవాలని తెలిపారు గిరిజన ప్రాంతంలో మహిళా సంఘాన్ని భలే పతం చేయాలని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం కై మహిళా కార్యకర్తలు కృషి చేయాలని తెలియజేశారు దేశంలోని కోటి 60 లక్షలు సభ్యత్వం ఉన్న ఐద్వా అతిపెద్ద సంగం అని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీ అన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో నేటికీ విద్య వైద్యం లో మహిళలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు మహిళలు ఆర్థికంగా బలపడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ హైమా, జిల్లా నాయకులు వివి జయ, జిల్లా ఉపాధ్యక్షులుదేవుడమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి శశికళ తదితరులు పాల్గొన్నారు

# బస్సు సౌకర్యం కల్పించండి.

ఏపీ ఆర్టీసీ చైర్మన్ కు మహిళలు వినతి పత్రం.



**అరకులోయ పెన్ పవర్ 22:**ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ నియోజకవర్గం మండలంలోని బస్కి గ్రామపంచాయతీ వరకు ఏపీ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, అరకులోయ టిడిపి ఇంచార్జ్, ఏపీ ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దొన్ను దొరకు బుధవారం మహిళా సంఘాల నాయకులు మహిళలు ఆయనకు విజ్ఞప్తి చేశారు. అరకులోయ నుండి బస్కి గ్రామపంచాయతీ వరకు ప్రయాణ కష్టాలు తీర్చాలని, ప్రతిరోజు మండల కేంద్రానికి ప్రభుత్వ కార్యాలయాల్లో రావడానికి రవాణా సౌకర్యం లేదని, తక్షణమే చొరవ చూపించి గ్రామపంచాయతీ వరకు ఏపీ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, గిరిజన మహిళలు ఏపీ ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ కు ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఆయన సానుకూలంగా స్పందించి తమ వంతు సహకారం అందిస్తానని బస్కి గ్రామపంచాయతీ వరకు ఏపీ ఆర్టీసీ బస్సు సౌకర్యం సేవలు అందించటానికి కృషి చేస్తానని మహిళలకు ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మహిళ నాయకురాలు మహిళలు టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కడశిల్ప గ్రామానికి సిమెంట్ రోడ్డు నిధులు విడుదల

- ఎంపీపీ, వైస్ ఎంపీపీల ప్రత్యేక చొరవ తోపనులకు శ్రీకారం
- వైస్ ఎంపీపీ గోపినాయక శారద





**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 22:-**చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ కడశిల్ప గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది. గ్రామంలో సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. (ఎంపీపీ) మరియు వైస్ ఎంపీపీలు ప్రత్యేకంగా కేటాయించిన నిధులతో ఈ కీలకమైన అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ గోపినాయక శారద చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ శారదా మాట్లాడుతూ... గ్రామంలో సౌకర్యాలను మెరుగుపరచడం, మౌలిక వసతులను కల్పించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎంపీపీతో పాటు తమ నిధుల నుంచి కేటాయించిన మొత్తాన్ని సక్రమంగా వినియోగించి, గ్రామస్తులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఈ సిమెంట్ రోడ్డును నాణ్యతతో, వేగంగా పూర్తి చేయిస్తామని ఆమె అన్నారు. నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయితే, ముఖ్యంగా వర్షాకాలంలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న రవాణా కష్టాలు, బురద సమస్యలు తొలగిపోయి మెరుగైన ప్రయాణ సౌలభ్యం లభిస్తుందని స్థానిక ప్రజలు, పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మర్రి రాజబాబు, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి వనగల బెన్నిబాబు. టిడిపి మండల అధ్యక్షుడు, కిల్లో పూర్ణచంద్రరావు, బిజెపి మండల అధ్యక్షులు, సాగిన బాలకృష్ణ, వైస్ సర్పంచ్ పాంగి మోహన్ రావు, ఎస్టీ సెల్ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి గోపినాయక త్రినాథ్. జనసేన నాయకుడు మఠం శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది. స్థానిక నాయకులు, కొత్తపాలెం పంచాయతీ సభ్యులు మరియు వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బలిమెల జలాశయం నిర్వహణపై ఆంధ్ర-ఒడిశా అధికారుల సమీక్ష

## నీటి వినియోగం, నిల్వలపై వివరాల సమీక్ష



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 22:**ఉమ్మడి నిర్వహణలో ఉన్న బలిమెల జలాశయం నిర్వహణ, నీటి వినియోగంపై ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల అధికారులు బుధవారం బలిమెలలోని ఓహెచ్పీసీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సెప్టెంబర్ నెలలో బలిమెల జలాశయంలో నీటి వినియోగం, నిల్వల వివరాలను అధికారాలు సమీక్షించారు. ప్రస్తుతం బలిమెల జలాశయంలో 74.98 టీఎంసీలు, జోలాపుట్ జలాశయంలో 30.31 టీఎంసీలు నీరు నిల్వలో ఉండగా, మొత్తం 105.29 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ఇంకా సుమారు 5 టీఎంసీల వరకూ నీరు వచ్చేందుకు అవకాశం ఉందని అంచనా వేశారు. దీంతో మొత్తం 113.29 టీఎంసీల నీటి నిల్వలు ఉండనున్నట్లు వెల్లడించారు.ఈ నిల్వల్లో ఏపీ జెన్‌కోకి 64.57 టీఎంసీలు, ఒడిశాకు 48.71 టీఎంసీలు వినియోగానికి కేటాయించారు.సెప్టెంబర్ నెలలో ఏపీ 7.61 టీఎంసీలు, ఒడిశా 3.96 టీఎంసీలు వినియోగించుకున్నట్లు లెక్కలు తేలాయి. అయితే, ఒడిశా ఈ గడిచిన కాలంలో అనుమతించిన మోతాదుకు మించి 4.88 టీఎంసీలు నీటిని అధికంగా వినియోగించిందని అధికారులు పేర్కొన్నారు.ప్రస్తుత నీటి సంవత్సరంలో ఇప్పటివరకు ఏపీ 13.47 టీఎంసీలు, ఒడిశా 20.34 టీఎంసీలు వినియోగించుకున్నట్టు లెక్కలు చూపించగా, ఒడిశా ఈ కాలంలో 6.87 టీఎంసీలు అధికంగా వినియోగించినట్లు స్పష్టం అయింది.ఇక ప్రస్తుతం గ్రిడ్ డిమాండ్ మరియు విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, బలిమెల జలాశయం నుంచి ఒడిశా 1500 క్యూసెక్కులు, ఏపీ 3700 క్యూసెక్కులు నీటిని వాడుకోవడానికి నిర్ణయం తీసుకున్నారు.ఈ సమీక్షా సమావేశంలో ఒడిశా జలవనరుల శాఖ నుంచి చీఫ్ ఇంజినీర్ సిబా ప్రసాద్ పాణిగ్రహీ, సూపరింటెండింగ్ ఇంజినీర్ రామకాంత్ పాత్ర,ఏఈఈ దిలీప్ కుమార్ దలాబెహ్రా,ఏఈలు గదాధర్ ప్రధాన్, కేసే పాణీ.ఒడిశా హైడ్రో పవర్ కార్పొరేషన్ తరపున సీనియర్ జెనరల్ మేనేజర్ దిలీప్ కుమార్ స్వాయ్,జీఎం (ఎలక్ట్రికల్) అక్షయ్ కుమార్ సాహూ, ఓం ప్రకాష్ నాయక్, డిప్యూటీ మేనేజర్ బెహరా, అసిస్టెంట్ మేనేజర్ సుబదీప్ పండా పాల్గొన్నారు.ఏపీ జెన్కో తరపున ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఈఈ రత్నకుమార్,ఏఈఈ చింతాటి సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం పై గ్రామాలలో అవగాహన కల్పించండి

- పీసా కమిటీలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- ఎంపీడీవో సీత మహాలక్ష్మి



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 22:-** చింతపల్లి మండలంలో పీసా కమిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్నారు. పీసా కమిటీ మండల కన్వీనర్ దూరి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన పీసా కమిటీ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పీసా కమిటీ సభ్యులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమె ముందు ఉంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీసా కమిటీలు ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు సమావేశాలు నిర్వహించుకోకపోవడంతో పీసా కమిటీ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి రాలేదన్నారు. ఇప్పటికైనా సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలపై చర్చించుకోవడం సంతోషకరమన్నారు. సమిష్టిగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని, పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదే క్రమంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం గ్రామాలలో ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వలన అనేక అనర్థాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ వాడకం పెనుముప్పుగా మారిందన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన వాతావరణ కాలుష్యమే గాక, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. అదే క్రమంలో కాలువలలోను ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడం వలన మురుగు నీరు పారే అవకాశం లేకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని, తద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర దోమ కారక వ్యాధులు వ్యాపించే అవకాశం లేకపోలేదన్నారు. ఇటువంటి వాటన్నింటిపై పీసా కమిటీ సభ్యులు గ్రామాలలో అవగాహన కల్పించాలని, అదేవిధంగా పి ఎస్ ఆర్ కమిటీ సభ్యులకు ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ మండల కన్వీనర్ సరమండ నాగరాజు, చిలకమ్మ, వివిధ పంచాయతీలకు చెందిన పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# జర్రెల సచివాలయాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్ అన్నాజీరావు



- పనితీరుపై సిబ్బందికి సూచనలు
- గ్రామసభలో పాల్గొన్న తహసిల్దార్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జర్రెల గ్రామ సచివాలయాన్ని జీకే వీధి రెవెన్యూ తహసిల్దార్ హెచ్. అన్నాజీరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించి, రికార్డులను పరిశీలించడంతో పాటు, ప్రజల నుండి సిబ్బంది సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు.తహసిల్దార్ మాట్లాడుతూ, “పంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా కార్యాలయం పనిచేయాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి,” అని సూచించారు. అనంతరం తహసిల్దార్ అసంపల్లి పేసా గ్రామసభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జర్రెల పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలపై, అలాగే అధికారుల పనితీరుపై సమాచారం తీసుకుని, ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు,పేసా కమిటీ సభ్యులు,గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

## జీకే వీధిలో హై వోల్టేజ్ తో గృహోపకరణాలకు భారీ నష్టం

15 టీవీలు, మిక్సీలు, మోటార్లు, ఇంటి వైరింగ్ కాలిపోయిన ఘటన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన హై వోల్టేజ్ విద్యుత్ ప్రసరణతో పలువురు నివాసదారులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. అకస్మాత్తుగా గృహాలు, వ్యాపార దుకాణాల్లో అధిక విద్యుత్ ప్రవాహం జరగడంతో పలు గృహోపకరణాలు కాలిపోయాయి.ఈ ఘటనలో సుమారు 15 టీవీలు, 4 మిక్సీలు, 2 టైలరింగ్ మోటార్లు, అలాగే 8 ఇళ్లలోని ఎలక్ట్రిక్ వైరింగ్ పూర్తిగా దెబ్బతిన్నట్లు బాధితులు తెలిపారు. అధిక వోల్టేజ్ కారణంగా వృద్ధులు, పిల్లలు భయాందోళనకు గురయ్యారు. స్థానికంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్‌లో సాంకేతిక లోపం వల్లే ఈ విద్యుత్ వ్యత్యాసం ఏర్పడిందని భావిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన ఏపిఈడిసిఎల్ అసిస్టెంట్ ఇంజినీర్ ప్రభాకర్ మాట్లాడుతూ, “సాంకేతిక లోపాన్ని పరిశీలిస్తున్నాం. సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం,” అని తెలిపారు. ఇక, బాధితులు తమకు జరిగిన నష్టానికి న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు.

# వైటిసి సిబ్బందికు భరోసా కల్పించాలి.

- గిరి శిఖర గ్రామాల గర్భిణీ స్త్రీ వసతీ గృహ సిబ్బందిను యధావిధిగా కొనసాగించాలి.
- మూడు సంవత్సరాలగా చెల్లించవలసిన బకాయిలు ఇవ్వాలి.
- ఉద్యోగ భద్రత కల్పించాలి.



**గుమ్మలక్ష్మీపురం. అక్టోబర్ 22.పెన్ పవర్.** మండలంలో గల వైటీసీ గర్భిణీ స్త్రీ వసతి గృహాలలో పనిచేస్తున్న సిబ్బందికు పెండింగ్ బకాయిలను చెల్లించి యధావిధిగా విధులను కొనసాగించాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కు కలెక్టరేట్ ఆవరణంలో గిరిజన సంఘా నాయకుల వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ.2018 నుండి 2025 వరకు విధులు నిర్వహిస్తున్న భద్రగిరి వైటిసీ గర్భిణీ స్త్రీల వసతి గృహ సిబ్బందిను యధావిధిగా కొనసాగించాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు,2020 కోవిడ్ లాక్ డౌన్ సమయంలో కూడా వాళ్ల కుటుంబాలను విడిచిపెట్టి ప్రాణాల సైతం లెక్కచేయకుండా,ఎన్నో కష్టాలు పడి నెలవారి వేతనంలు సమయానికి అందకపోయినా విధులు నిర్వహించారని,గత మూడు సంవత్సరాలుగా వేతనాలు అందకపోయినా ఐటీడీఏ వారు ఇచ్చిన హామీ ప్రకారంమే విధులు నిర్వహించారని. ఇప్పుడు వేతనాల గురించి అడిగితే ఐటీడీఏ పీవో బడ్జెట్ లేదు అని సమాధానం ఇస్తూ మీరు కొన్నాళ్లపాటు విధులు నుండి తప్పుకోవాలని అన్నారని,సంఘ నాయకులు తెలిపారు.కష్ట సమయం లో విధులు నిర్వహించిన సిబ్బందులు తప్పుకోమనడం ఇది సరైన సమన్యాయం కాదని గిరిజన సంఘ నాయకులు తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు,మంత్రి గుమ్మడి సంధ్యారాణి కు గిరిజన సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు.వైటిసి సిబ్బంది.ఎం.పి.హెచ్. డబ్ల్యు(ఎఫ్), ఏఎన్ఎం లు,డ్రైవర్లు, స్వీపర్లు.పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానంలో వైభవంగా స్వాతి హోమ మహోత్సవం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** విశాఖ జిల్లా ఆధ్యాత్మికతకు, శిల్పకళ వైభవానికి చిరునామా అయిన సింహాద్రి పర్వతంపై వెలసిన శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో, భక్తిరసపారవశ్యంలో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకుని, అక్టోబర్ 22 బుధవారం నాడు దేవస్థానంలో 'స్వాతి హోమం' అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడింది.

**భక్తుల హరినామ స్మరణతో మార్మోగిన సింహాచలం..**

అరుణోదయానికే ఆలయ అర్చకులు ప్రభాత ఆరాధనలతో హోమ మహోత్సవానికి శుభారంభం చేశారు. అనంతరం ఉత్తర రాజగోపురం సమీపంలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆస్తాన మండపంలో శ్రీ సుదర్శన స్వామి, గోవిందరాజుల ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకారంతో ఆశీర్వాద స్థానాలు కల్పించారు.

**హోమ విభవం – శాస్త్రోక్తంగా అగ్నిహోత్రం..**

ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో, వేదపండితుల సమక్షంలో కలశారాధన, బింబారాధన, వేద మంత్రోచ్చారణతో అగ్ని ప్రతిష్ఠాపన, శ్రీ నృసింహ సుదర్శన మంత్రపారాయణాలు, పంచ శుక్తాల ఆవహనం, ఇతివృత్తాలన్నీ శాస్త్రోక్తంగా, వైదికరీతిలో నిర్వహించబడ్డాయి. మంగళ వాయిద్యాల మధ్య భక్తులు తమను తాము దైవానుభూతిలో మునిగిపోవలసిన విధంగా హోమం సాగింది.

**భక్తుల సహభాగిత్యంతో పూజా కార్యక్రమాలు..**

స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ నృసింహస్వామి అష్టోత్తర శతనామావళితో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపాల్లో భక్తుల కోసం తీర్థ ప్రోక్షణ, పుణ్య జలాల వితరణ జరిగాయి.

**మహా పూర్ణాహుతి – దైవిక శ్రేయస్సు కోసం..**

హోమం అనంతరం మహా పూర్ణాహుతి ఘనంగా జరిగి, అనంతరం కలశంతో ఆలయ ప్రదక్షిణ చేసి, భక్తులపై తీర్థ జలాల ప్రోక్షణ నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వాదాలతో యజ్ఞప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ సహాయ కార్యనిర్వాహణ అధికారి కె.తిరుమలేశ్వరరావు పర్యవేక్షించగా, ఆలయ సిబ్బందికి ప్రత్యేకమైన విధి నిర్వచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. దీంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారి కృపాభిషేకానికి పాత్రులయ్యారు. ఈ ఉత్సవాన్ని ప్రత్యక్షంగా దర్శించిన భక్తులు తమ జీవితంలో ఒక అపూర్వమైన అనుభూతిని పొందినట్టు పేర్కొన్నారు. ప్రకృతి సౌందర్యం మధ్య, ఆధ్యాత్మిక శాంతితో నిండి ఉన్న ఈ దివ్యక్షేత్రం మరింత వైభవంగా ఆవిర్భవించింది. సింహాచల క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంత ప్రాశస్త్యాన్ని పొందిందో, ఈ స్వాతి హోమం ద్వారా మరోసారి తేటతెల్లమైంది. భక్తిశ్రద్ధలతో, వేద ఘోషలతో ఉజ్జ్వలంగా సాగిన ఈ మహోత్సవం, భక్తులందరికీ శాంతి, సంపద, సౌభాగ్యాలను ప్రసాదించగలదని విశ్వాసం.



# పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి సమ్మె ప్రారంభం

- ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం చేస్తాం.
- సిఐటియు మండల కార్యదర్శి కె కొర్ర శంకర్రావు. శానిటేషన్ కార్మికులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 22.** మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై బుధవారం నుండి సమ్మె చేస్తునట్లు సిఐటియు మండల కార్యదర్శి కె శంకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శానిటేషన్ కార్మికుల సమస్య పరిష్కారమయ్యేంత వరకు సామాజిక ఆరోగ్య కేంద్ర ఆవరణములో శాంతియుతంగా సమ్మె చేస్తున్నట్లు ఆయన అన్నారు. శానిటేషన్ వర్కర్లకు ప్రభుత్వం కనీస వేతనం 26 వేలు పెంచాలని, 2024 లో పెంచిన జీవో ప్రకారం 18600 రూపాయల వేతనాలు చెల్లించాలని అన్నారు. శానిటేషన్ కార్మికులకు పిఎఫ్ సమస్య పరిష్కరించి బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, టెండర్ విధానం రద్దుచేసి ప్రతినెల మొదటి వారంలో జీతాలు చెల్లించాన్నారు. డ్యూటీ చార్ట్ ప్రకారం పిఎఫ్ నంబర్ ఇవ్వాలని, శానిటేషన్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. లేనియెడల ఆందోళన ఉద్ధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెలో గిరిజన సంఘం నాయకులు పి భీమరాజు, ఎంఎం శ్రీను, ఎస్ గాసిరాం పాల్గొని తమ మద్దతు ప్రకటించినట్లు శంకర్రావు పేర్కొన్నారు. ఈ సమ్మెలో ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు వి కౌసల్య, కె సుబ్బలక్ష్మి, ఎస్ చిట్టిబాబు, బి కాశీనాథ్, కే దేవి, ఎస్ మత్స్య కొండబాబు, కిముడు గాసన్న, కే వసంత, ఎస్ సత్యలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి దంపతులు



**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్, తన సతీమణి సమేతంగా బుధవారం సింహాచలం దేవస్థానాన్ని శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానానికి విచ్చేసిన న్యాయమూర్తి దంపతులను ఆలయ పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, మరియు దేవస్థాన పిఆర్ఓ నాయుడు ఘనంగా స్వాగతం పలికారు. తరువాత, జస్టిస్ వేణుగోపాల్ దంపతులు స్వామివారిని దర్శించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలిస్తూ, స్వామివారి కృపకటాక్షాలను అందుకోవడంలో వారికి సహకరించారు. ఈ పుణ్యసందర్భంగా దేవస్థానం తరపున న్యాయమూర్తి దంపతులను శేష వస్త్రాలతో సత్కరించి, శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# ఎన్‌ఏడి, బాజీ జంక్షన్ ట్రాఫిక్ బాధలు తీరనున్నయా?

## ప్రత్యామ్నాయ మార్గ అభివృద్ధి పనులు ప్రారంభం







**ఎన్‌ఏడి, పెన్ పవర్, అక్టోబర్ 22 :** నగరంలోని ముఖ్య రహదారి అయిన ఎన్‌ఏడి కొత్తరోడ్డు నుండి బాజీ జంక్షన్ వరకు ఇటీవల తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో, వాహనదారుల ఇబ్బందుల నివారణకు ప్రత్యామ్నాయ రహదారి అభివృద్ధికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, బాజీ జంక్షన్ వద్ద కొబ్బరిబొండాలు షాప్ వెనుక నుండి ఎన్‌ఏడి సులభకంప్లెక్స్ వరకు ఉన్న భద్రతలేని, గుంతలతో నిండి ఉన్న రహదారిని అభివృద్ధి చేయాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ గణబాబు సూచన మేరకు జీవీఎంసీ నిధులు మంజూరు చేయించబడ్డాయి. తద్వారా ఆ మార్గం త్వరలోనే వాహనదారుల వినియోగంలోకి రానుంది. ఇందులో భాగంగా రహదారికి ఇరువైపులా ఆక్రమణకు గురైన ప్రాంతాలను తొలగించి, పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలిసి పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో 90 వార్డ్ కార్పొరేటర్, మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బొమ్మిడి రమణ ముఖ్యపాత్ర వహించారు. ఆయన స్వయంగా జీవీఎంసీ నిధుల్ని మంజూరు చేయించడంతో పాటు, 90 వార్డులోని కాలువలు, రోడ్ల అభివృద్ధికి సంబంధించి పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 90వ వార్డ్ ప్రెసిడెంట్ శరగడం అరుణ్, మాజీ వార్డ్ ప్రెసిడెంట్ యలమంచిలి ప్రసాద్, జోన్ 8, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రామలింగేశ్వర రెడ్డి, సర్వేయర్ కుమార్ స్వామి, ఇంజనీరింగ్ డిఈ వెంకటలక్ష్మి, వర్క్ సూపర్వైజర్ సోమేశ్, సానిటరీ ఇన్స్పెక్టర్ బుచ్చిబాబు, 91వ వార్డ్ ప్రెసిడెంట్ నారపిన్ని సత్తిరాజు, తెలుగుదేశం పార్టీ నాయకురాలు నరవ అనూష, మార్కెటింగ్ డైరెక్టర్ ఉప్పాటి శివ, జేఎన్టీయూ ఉప్పిలి రామకృష్ణ, 51 బూత్ ఇంచార్జి శ్రీను పట్నాయక్, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతల సతీష్, 90వ వార్డ్ యూత్ సెక్రటరీ బావరాజు సతీష్, బీసీ సెల్ ప్రెసిడెంట్ నమ్మి రవి పాల్గొన్నారు. ఈ చర్యల వల్ల వాహనదారులకు తక్కువ సమయంలో గమ్యస్థానానికి చేరుకునే అవకాశం ఉండనుంది. అదే విధంగా ఆక్రమణల తొలగింపు, కాలువల నిర్మాణం, సకాలంలో పనుల పూర్తి ద్వారా నగర అభివృద్ధిలో మరో కీలక అడుగు వేయనుంది.

# అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణ మహోత్సవం బుధవారం సింహాచలం క్షేత్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఆర్జిత సేవగా ప్రతిరోజూ నిర్వహించే ఈ కార్యక్రమం, ఈ రోజు విశేష భక్తి శ్రద్ధలతో అలరించింది. అర్చకస్వాములు, ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో కూడి మండపంలో అధిష్టింపజేశారు. అనంతరం, నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చేపించి, పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం ద్వారా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కల్యాణోత్సవంలో భాగంగా కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర%–%బెల్లం మార్పిడి, మాంగళ్యధారణ, తలంబ్రాల కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, అర్చకస్వాముల నేతృత్వంలో శుభకారకంగా జరిగాయి. ఈ కార్యానంతరం మంత్రపుష్పం, మంగళాశాసనాలు ఘోషించబడ్డాయి. అనంతరం భక్తులకు వేదాశీర్వచనాలు, శేష వస్త్రాలు, మరియు తీర్థ ప్రసాదాలు అందజేయబడ్డాయి. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అంతరాలయ దర్శనాన్ని కల్పించడం ద్వారా వారిలో ఉత్సాహం, భక్తి పారవశ్యం వెల్లివిరిసింది.

# సింహాచలం గాంధీనగర్‌లో కార్డన్ సెర్చ్

## రౌడీషీటర్ ఇల్లు తనిఖీ, మద్యం సీజ్ చేసిన గోపాలపట్నం పోలీసులు



**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** సురక్షిత సమాజ నిర్మాణానికి భాగంగా, ఈ రోజు ఉదయం విశాఖపట్నం నగరంలోని సింహాచలం మండలం గాంధీ నగర్ ప్రాంతంలో పోలీసులు విస్తృత స్థాయిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలో ఒక రౌడీషీటర్ నివాసాన్ని పరిశీలించి, అక్కడ అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన ఏడు మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మద్యం అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించి, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ ఆపరేషన్‌లో గోపాలపట్నం సీఐ సన్యాసినాయుడు, ఎస్సై రామారావు, పీఎస్ఐలు కిరణ్ కుమార్, మారయ్య మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ, చట్ట విరుద్ధ కార్యకలాపాలను తిప్పికొట్టే ఉద్దేశ్యంతో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. పౌరులు శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని కోరుతూ, ఈ తనిఖీ విజయవంతంగా ముగిసినట్లు వెల్లడించారు.

# నర్సీపట్నం సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ కమిటీపై కేసు నమోదు

**నర్సీపట్నం, పెన్ పవర్ (అక్టోబర్ 22) :** అనకాపల్లిలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉడతపల్లి జానకిరామ్ (జాన్) ఫిర్యాదు మేరకు సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ కమిటీపై నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరావు కేసు నమోదు చేశారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం నర్సీపట్నంలో ప్రసిద్ధి చెందిన సెంటినరీ బాప్టిస్ట్ చర్చికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని విచారణ జరపాలని పిటిషనర్ ఉడతపల్లి జానకిరామ్ (జాన్) ఫిర్యాదు చేశారు. గత నెల 14వ తేదీ ఆదివారం చర్చిలో జనరల్ బాడీ నిర్వహిస్తుండగా చర్చిలో భక్తులు సమర్పిస్తున్న కానుకలు, కోర్టు కేసుల్లో ఉన్న స్థలాలు వ్యక్తులతో కుమ్మక్కై దేవాలయానికి సంబంధించిన కానుకలు దుర్వినియోగం చేస్తున్నారని ప్రశ్నించగా, సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న నెల్లూరి నవీన్ కుమార్ (బబ్బు) , నెల్లూరు నిచ్చల్ రాజన్, కె. రంజిత్ కుమార్, చొప్ప రోహిణి రోజ్ ( జాజి), నెల్లూరి క్లారా డయాన(షైనీ) లు తనపై దాడి చేశారని జానకిరామ్ పిర్యాదు చేశారు. పి జి ఆర్ ఎస్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో విచారణ జరిపి పై వ్యక్తులపై కేసు నమోదు చేశామని నర్సీపట్నం పట్టణ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. తరచుగా చర్చ్ లో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, ఏకచత్రాధిపత్యం, నియంత వ్యవహారం ప్రశ్నిస్తుండడంతో నన్ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో దాడి చేశారని వీరి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ కార్యాలయంలో నర్సీపట్నం ఆర్డిఓ కు పట్టణ పోలీస్ స్టేషన్లోని ఫిర్యాదు చేశామని జానకిరామ్ విలేఖరులకు తెలిపారు.

# సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్ సంస్కరణలతో ప్రజలకు మేలు

◆ జీఎస్టి ప్రయోజనాలను వివరించిన టీడీపీ మండల నాయకులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 22.** మండలంలో గల మాకవరం పంచాయతీ, బీడీచంపా గ్రామంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించామని, జీఎస్టి వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీఎస్ట 2.0 సంస్కరణలను రోజువారీ నిత్యావసర సరకులు, కిరాణా సామాగ్రి, ఆరోగ్యం, జీవిత బీమా, దుస్తులు, పాదరాక్షలు, మందులు, స్టేషనరి, వాహనల ధరలను తక్కువ జీఎస్ట రేట్లు గురించి ప్రజలకు వివరించా మన్నారు. అనంతరం అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి శాస్త్రిబాబు మాట్లాడుతూ.. జీఎస్టీ - బెటర్ - సింపుల్ సంస్కరణలతో ఒక్క నెలలో మీరు ఎంత ఆదా చేస్తున్నారో తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది కాలంలో ఎన్నాడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం చూశామన్నారు. పీఎం జన్మన్ పథకం ఇల్లు, బీటి రోడ్లు, ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వనికి మాత్రమే దక్కుతుందన్నారు. ఆ గ్రామానికి పిల్లలకు చదువుకొనుటకు పాఠశాల భవనంలేక మన ప్రభుత్వం గుర్తించి 14.65 లక్షలు రూపాయలతో ఎంపీపీస్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని అన్నారు. గత ఐదు సంవత్సరాలు పాలకులు ఒక ఇల్లుగాని, మంచి నీరు గాని అభివృద్ధి గాని, సంక్షేమంగాని ఎక్కడ జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కె జాగ్రత్రాయ్, పిఏసిఎస్ చెర్మన్ ఎస్ బాబూజీ, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి శాస్త్రిబాబు, తెలుగు యువత అధ్యక్షులు ఎం చిన్న, సీనియర్ నాయకులు నీలకంఠం పాత్రో, టీడిపి మాజీ సర్పంచ్ నీలకంఠం, మండల సెక్రటరీ కె ఊర్ధోవ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ కె లోక్కిరామ్, ఉప కోశాధికారి కె పద్మనాభం, నాయకులు ఎం బీమన్నా, కె మోహన్, జె గంగాధర్, గోపాల్, సుబ్రహ్మణ్యం, జీ రఘునాద్, నాగేష్, ఎస్ శివలు గ్రామస్తులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పానీయాలు అమ్మితే కఠిన చర్యలు తప్పదు

టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 22.**
మండలంలో గల దారేల పంచాయతీలో మత్తు పానీయాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. మత్తు పానీయాలు వ్యాపారం ఎవరు చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మత్తు పానీయాలు విక్రయించి కుటుంబాన్ని దూరం చేసుకోవద్దని, మత్తు పానీయాలు విక్రయించవద్దని అనేకమార్లు చెబుతున్నప్పటికీ కూడా కొంతమంది వ్యాపారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని, ఎవరు చేసినా వారు ఖచ్చితంగా జైలుకి వెళ్లక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే పంచాయతీలో పోలీసు నిఘా వ్యవస్థ పని చేస్తుందని, అందువల్ల మత్తు పానీయాలు ఎవ్వరు విక్రయించవద్దన్నారు. ఎవరైనా సార వ్యాపారం చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని లేదా ముంచంగిపుట్టు పోలీసువారికి, పాడేరు ఎక్సైంజ్ అధికారులకు తెలియజేయాలన్నారు. ఎవరు సారా జోలికి వెళ్లిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, పంచాయితీ పరువు తీసే విధంగా ఎవరు వ్యవహరించిన ఉపేక్షించేది లేదన్నారు. సార వ్యాపారం ఇప్పటికైనా మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామన్న, లొల్లి, మధు, గణపతి సాధురం మురళి చవితియా గోపాలం ఆనందరావు కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ మోసాల బారిన పడకుండా ప్రజలను చైతన్య పరుస్తూ,,

కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో 12 వ వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్



**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబరు 22:** కూటమి ప్రభుత్వం,ప్రభుత్వ మెడికల్ కాలేజిలను ప్రైవేట్ పరం చేస్తున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.పిలుపు మేరకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు.ఆధ్వర్యంలో బుధవారం 12 వ వార్డు లీలసుందరయ్యనగర్ పరిధిలో కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతిలో ప్రభుత్వ కాలేజీలను ప్రయివేట్ పరం చేసి,పేదవారికి వైద్య విద్య దూరం చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వార్డు అధ్యక్షుడు మొల్లి హేమంత్. ప్రారంభించారు.ప్రతీ ఇంటిఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు చేస్తున్న మోసాన్ని తెలియపరచి,మద్దతుగా వారి వద్ద సంతకాలను సేకరించారు. 12 వ వార్డులో అత్యధికంగా సంతకాల సేకరణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కార్యదర్శి బెవర జగదీష్,జిల్లా ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి వి.జ్యోతి ప్రకాష్,బంధం శ్రీను,సత్యనారాయణ,కొండమ్మ,,అర్జున్,మోహన్ సంతోష్,కనకరాజు,ఆర్.శ్రీను, రాజులమ్మ,శ్రీనివాస్ రెడ్డి వినోద్,మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేసే వారిని పార్టీ అధిష్టానం గుర్తిస్తుంది





◆ వైయస్సార్సీపి మున్సిపల్ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెటి సుబ్బారెడ్డిని
◆ అభినందించిన తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త
◆ మొల్లి అప్పారావు

**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 22:** వైయస్సార్సీపి లో పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన వారినీ గుర్తించిన అధిష్టానం ఉన్నత పదవులలో వారిని నియమించింది.ఈ సందర్భంగా 12 వ వార్డుకు చెందిన మాజీ వార్డ్ అధ్యక్షుడు కన్నెటి సుబ్బారెడ్డిని వైఎస్ఆర్సిపి జిల్లా మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా 12 వ వార్డు బూత్ కన్వీనర్లు వార్డు నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు అయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త మొల్లి అప్పారావు.పాల్గొని ఆయనను అభినందిస్తూ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి కష్టపడి పని చేసిన వారిని ప్రతి గుర్తిస్తుందని తన హయాంలో తూర్పు నియోజకవర్గం లో అనేకమందికి పార్టీ గౌరవిస్తూ ఉన్నతి పదవులు కేటాయించడం అభినందించదగ్గ విషయమని రాబోయే రోజులలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని, రాబోయే కాలంలో తిరిగి వైసీపీ ప్రభుత్వ అధికారంలోనికి రానుందని కూటమి ప్రభుత్వ విధివిధానాలు ప్రజా సంక్షేమం కోసం కాదని కేవలం పి పి పి పద్ధతి ద్వారా ప్రభుత్వ ఆస్తులను తమ సొంత మనుషులకు కట్టబేట్టేందుకే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వం కాల గర్భంలో కలిపేస్తుందని ఆయన అన్నారు.సుబ్బారెడ్డి మాట్లాడు పార్టీ కష్టకాలము నుండి పార్టీ వెన్నంటి నడిచిన నన్ను గుర్తించి మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని పార్టీ అభివృద్ధికి పార్టీ బలోపేతానికి మరియు అందరి సహాయ సహకారాలతో పార్టీ విజయానికి సమన్వయంతో పాటు పడతానని ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తద్వారా పార్టీని ప్రజలలోనికి తీసుకుని వెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మొల్లి హేమంత్. పార్టీ సీనియర్ నాయకులు సూర్యారావు.మందారెడ్డి. జ్యోతి ప్రకాష్.బూత్ కన్వీనర్లు మోహన్.అర్జున్.రొంగలి శ్రీను. సంతోష్. రాజులమ్మ. కొండమ్మ.మౌళి.కిషోర్ రెడ్డి.బుజ్జి. వెంకటప్పరావు. కనకరాజు.కేబుల్ వాసు. సత్యనారాయణ.మీడియా వింగ్ బెవరా జగదీష్.పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గిడ్డి



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్ 22:** గత ప్రభుత్వం పి. గన్నవరం నియోజకవర్గం లో రహదారులు అభివృద్ధి చేయకపోడంతో ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొన్నారు.
ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ రహదారుల అభివృద్ధికి కృషికి ప్రజా సమస్యల పై ఆయన చూపిస్తున్న చొరవ పై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో రహదారుల అభివృద్ధికి కృషి చేయడానికి అధిక ప్రాధాన్యత కల్పించడంతో అంబాజీపేట లో పలు రహదారులు అభివృద్ధికి నోచుకున్నాయి. దీనిలో భాగంగా మాచవరం పంచాయతీ కొర్లపాటిపాలెంలో
సుమారు రూ. 1.10 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న రోడ్ కమ్ డ్రెయిన్ పనులను పరిశీలించారు. ఆయనతోపాటు కూటమి నాయకులు, కొర్లపాటి గోపి, ఏఎమ్ సి వైస్ చైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, సొసైటి అధ్యక్షుడు అల్లాడ రవి తాటికాయల శ్రీ ను పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పేపర్ మిల్ వ్యర్థాలను పరిశీలించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి పెన్ పవర్, అక్టోబర్ 22** పేపర్ మిల్లు వ్యర్థ జలాల వలన మండలంలోని పలు గ్రామాలలో పశుపక్ష జాతులు, పంటలు దెబ్బతిని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు .బుధవారం ఆంధ్ర తెలంగాణ సరిహద్దులోని అశ్వరావుపేట ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మి తులసి పేపర్ మిల్ నుండి వెలువడుతున్న వ్యర్థ జలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సమస్యలపై, ప్రజల ఆరోగ్యం, పంటల రక్షణ కోసం అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని అన్నారు. పేపర్ మిల్లు నుండి వ్యర్థాలు శుద్ధి చేయకుండా బయటకు వదలకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని కాలుష్య నియంత్రణ శాఖ అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు కాలుష్య నియంత్రణ అధికారులు కే వెంకటేశ్వరరావు, ఎస్ రమేష్ ఉన్నారు

## పేదలకు అండగా టిడిపి నాయకులు



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 22:** సీతానగరం మండలంలోని వంగలపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని అరుంధతి పేటలో ఇండిగిమెల్లి. సతీష్ యువత ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న గాలింకి శీను, మద్దిపాటి చంటియ్య పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన భ్రాతృత్వాన్ని చాటుకున్న టిడిపి నాయకులు, ఈ సందర్భంగా గద్దె వెంకటకృష్ణ చౌదరిమాట్లాడుతూప్రజలకు ఏ సమస్యలు లేకుండా పరిష్కార దిశగా తాను కృషి చేయడమే నా ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. పలువురు మృతి చెందిన కుటుంబాలకు వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మద్దిపాటి సుజీరాజు, నీరుకొండ శివ, గద్దె శ్రీనివాస్,యాదిబిల్లిపృథ్వి రాజు , తదితరులు పాల్గొన్నారు,

## వాసిరెడ్డి దేవుళ్లు మృతి తీరని లోటు.

**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 22.** రౌతులపూడి గ్రామ పెద్దాయన, గ్రామ స్థితిగతులను రూపురేఖలను మార్చిన మహానాయకుడు, ప్రజాభిమాని ప్రజా బాంధవుడు ప్రజామనిషి మాజీ సర్పంచ్ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు (దేవుళ్ళు) మృతి రౌతులపూడి గ్రామానికి తీరనిలోటని. మాజీ మంత్రి కాకినాడ వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. తండ్రిని కోల్పోయిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్ గ్రామ సర్పంచ్ ఉప భాస్కర రావును పరామర్శించి ఓదార్చారు. అనంతరం దేవుళ్ళు చిత్ర పటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## త్వరలో కొత్తపేటలో అన్న క్యాంటీన్ ప్రారంభం

రూ.5కే అన్నార్తుల ఆకలి తీర్చనున్న కూటమి ప్రభుత్వం



**కొత్తపేట,పెన్ పవర్, అక్టోబర్ 22:** అన్నార్తుల ఆకలిని తీర్చే సత్కార్యానికి కొత్తపేట కేంద్రంగా మారబోతోంది. ఐదు రూపాయలకే భోజనం అందించే అన్న క్యాంటీన్ త్వరలో కొత్తపేటలో ప్రారంభం కానుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో అన్న క్యాంటీన్లను ప్రారంభించిన విషయం తెలిసిందే.ఆ దిశగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చొరవ తీసుకుని కొత్తపేటలో అన్న క్యాంటీన్ స్థాపనకు కృషి చేశారు. స్థల సేకరణ పూర్తి చేసి, నిధుల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన ఆయన తాజగా పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, రైతు బజార్, బస్టాండ్ సెంటర్ సమీపంలో అన్న క్యాంటీన్ నిర్మాణం జరుగుతోంది. పట్టణానికి వచ్చే ప్రజలకు, దినసరి కూలీలకు ఇది అక్షయపాత్రగా మారనుంది. అందరికీ సులభంగా చేరుకునే ప్రదేశంలో ఏర్పాటు చేయడం విశేషం.
కొత్తపేట నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజోపయోగ దృష్టితో ముందడుగు వేయడం పట్ల ప్రశంసలు కురిపిస్తున్నారు. పనులు పూర్తి కావడంతో త్వరలోనే అన్న క్యాంటీన్‌ను ప్రజలకు అంకితం చేయనున్నారు.

# మానవాళికి మొక్కలు ప్రాణాధారం - చెట్లను సంరక్షించుకోవాలి: మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం, పెన్ పవర్,అక్టోబర్ 22:**మానవాళి మనుగడకు చెట్లే ప్రాణాధారం అని, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.రామచంద్రపురంలోని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం జన్మదినం సందర్భంగా, స్థానిక పసలపూడి జంక్షన్ నుంచి వి.ఎస్.ఎం కళాశాల వరకు జరిగిన మొక్కల నాటే కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

“ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షిస్తే వాతావరణ కాలుష్యం తగ్గి, హరిత ఆంధ్ర నిర్మాణం సాధ్యమవుతుంది” అన్నారు.ఒకేసారి 70 మొక్కలను ట్రీ గార్డ్ రక్షణతో నాటడం శుభప్రారంభమని పేర్కొన్నారు.

సత్యం వాసంశెట్టి మాట్లాడుతూ

“సేవలో ఉన్న సంతృప్తి మరెక్కడా దొరకదు. ప్రతి వసంతానికి ఒక మొక్క చొప్పున నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం మా ఫౌండేషన్ ధ్యేయం” అని తెలిపారు.అలాగే, ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర %-% పచ్చదనం కార్యక్రమాలకు అనుగుణంగా ఈ మొక్కల నాటకం నిర్వహించామని,సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని చెప్పారు.

ఫౌండేషన్ తరఫున ఇప్పటికే బడ్డీ కొట్లు పంపిణీ, అన్నదానం, ఆస్పత్రి రోగులకు పండ్లు పంపిణీ, విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమానికి హాజరైనవారు:జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ కమిషనర్ రాజు, డిఇ శ్రీకాంత్, ఏఈ సునీల్, ఎస్కేపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉండవిల్లి శివ, గంగవరం మండల అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, మరియు కూటమి నాయకులు మేడిశెట్టి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, నారపురెడ్డి బలరాం,దంగేటి గౌరీశంకర్,సంపత్ సత్య నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, బళ్ల లక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగమయ్యారు. కార్యక్రమానికి ప్రారంభంగా పసలపూడి జంక్షన్‌లోని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా తప్పదు - అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ హెచ్చరిక

- శానిటేషన్, త్రాగునీటి నాణ్యతపై కాకినాడలో విస్తృత పరిశీలన





**కాకినాడ, పెన్ పవర్,అక్టోబర్ 22:**కాకినాడ నగరంలో రోడ్లపై చెత్త వేస్తే ఇకపై తప్పనిసరిగా జరిమానా విధించనున్నట్లు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ హెచ్చరించారు.బుధవారం ఆయన నగరంలోని పలు డివిజన్లలో పర్యటించి శానిటేషన్ నిర్వహణ, త్రాగునీటి సరఫరా, డంపింగ్ యార్డ్ పరిస్థితులు, అన్న క్యాంటీన్ సేవలు తదితర అంశాలను సమీక్షించారు.సుధాకర్ జగన్నాథపురంలోని చంద్రిక థియేటర్ వద్ద కల్వర్ట్ పై స్లాబ్ లేక ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని గుర్తించి, తక్షణమే అధికారులను స్లాబ్‌లు వేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ఇళ్ల నుంచి వచ్చే చెత్తను రోడ్లపై పడేయకుండా తప్పనిసరిగా పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలి. ఇకపై చెత్తను రోడ్లపై వేస్తే ఎవరైనా అయినా జరిమానా తప్పదు” అని హెచ్చరించారు.నగర శుభ్రత కాపాడటంలో ప్రతి పౌరుడూ బాధ్యత వహించాలని, “శుభ్రంగా కాకినాడ ఆరోగ్యంగా కాకినాడ” అనే నినాదంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తదుపరి ఆయన డంపింగ్ యార్డ్ వద్ద సమస్యలను పరిశీలించి, చెత్త వాహనాల క్రమబద్ధ నిర్వహణపై అధికారులకు సూచనలు ఇచ్చారు. త్రాగునీటి సాంద్రతను స్వయంగా పరీక్షించి, ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత విభాగాధికారులను ఆదేశించారు.అంతేకాక సంజీవ్‌నగర్‌లోని అన్న క్యాంటీన్ కార్యకలాపాలను కూడా పరిశీలించి, అల్పాహారం నాణ్యతపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్లు రాంబాబు, నాయుడు, ఇంజనీరింగ్ విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం, సేవా గుణం గొప్ప వరం

- మంత్రి వాసంశెట్టి సుభాష్
- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు ఆదర్శం- “సేవే సత్యం, సేవే నిత్యం” పురస్కారాలు ప్రధానం





**రామచంద్రపురం, పెన్ పవర్,అక్టోబర్ 22**:నేటి సమాజంలో దాతృత్వం, సేవా గుణం కలిగి ఉండటం గొప్ప వరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సమాజంలో ఇలాంటి సేవా దృక్పథం కలిగిన సంస్థలు ఉండడం ఎంతో సంతోషకరమని అన్నారు.

స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపం లో జరిగిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో “సేవే సత్యం, సేవే నిత్యం పురస్కార్ – 2025” కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మంత్రి మాట్లాడుతూ, సమాజసేవే పరమావధిగా భావిస్తూ నిరుద్యోగులు, వితంతువులు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చేసిన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు.

“సమాజం మనకు ఏమిచ్చింది అనే కంటే, మనం సమాజానికి ఏమిచ్చాం అనే ఆలోచన మనిషిని గొప్పవాడిని చేస్తుంది” అని తెలిపారు.సీఎం చంద్రబాబు నాయుడు ఆశయమైన ‘పే బ్యాక్ టు ది సొసైటీ’ నినాదం ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ,

“సాటివారి కష్టాల్లో తోడుగా ఉండటం లోనే అసలైన ఆనందం ఉంది. ప్రతి ఏడాది అక్టోబర్ 20న నా పుట్టినరోజు సందర్భంగా ఈ అవార్డులను కొనసాగిస్తాను” అని తెలిపారు.“అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు, ఎప్పుడూ సాయం చేయి, ఎవరినీ బాధించకు” అనే మానవత్వపు సందేశంతో ముందుకు సాగుతామని తెలిపారు.

జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ, “సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తున్న వాసంశెట్టి సత్యం సేవలు అందరికీ ఆదర్శం” అన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ, “ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటాం” అన్నారు.

తదుపరి, సమాజానికి విశిష్ట సేవలు అందించిన ఐదుగురు ప్రతిభావంతులకు మంత్రి సుభాష్ చేతుల మీదుగా “సేవే సత్యం, సేవే నిత్యం” పురస్కారాలు ప్రదానం చేశారు.అవార్డు గ్రహీతలు:

1. రాజా కాకర్లపూడి నరసరాజు – మాజీ మున్సిపల్ చైర్మన్
2. గుండుభోగుల లక్ష్మణరావు – కమెర్ల మందు సేవలందించిన వైద్యుడు
3. పోలిశెట్టి చంద్రశేఖర్ – జనసేన ఇంచార్జ్, సామాజిక సేవకుడు
4. కొప్పిశెట్టి శ్రీకృష్ణ సాయి – రేవతి సైన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు
5. కసిరెడ్డి సత్తిబాబు %డ% సురేష్ – అంగవైకల్యాన్ని అధిగమించి ఉపాధ్యాయునిగా నిలిచిన సత్తిబాబు మరియు ఆయనకు అండగా నిలిచిన సోదరుడుఅవార్డు గ్రహీతలను మంత్రి సుభాష్ చేతుల మీదుగా జ్ఞాపికలు, దుశాలువాలతో ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలోరామచంద్రపురంనియోజకవర్గంల లోని కూటమి పార్టీ నాయకులు, ప్రముఖులు, ఫౌండేషన్ సభ్యులు, సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నరు.

# ఆసుపత్రి తెరిచి ఉంది.. సిబ్బందే లేరు..!






**ఏలూరు అక్టోబర్ 22 పెన్ పవర్ :** పశుసంవర్ధక శాఖ ఆసుపత్రులపై ఆశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడి సిబ్బంది విధులకు గేర్ హాజరవుతున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పశు సంపదకు వైద్యం అందించే సిబ్బంది ఆసుపత్రిలో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు వైద్యం అందించాలి. కానీ ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రిని తెరచి సొంత పనుల మీద,బయటకు వెళ్ళిపోతున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి. ఆసుపత్రి తెరచి ఉన్నా కనీసం సమాచారం ఇచ్చేవారు లేకుండా పోతున్నారు. ఇది దెందులూరు మండలం పశు సమర్ధక శాఖ పశు వైద్యశాల దుస్థితి. ఇక్కడ కార్యాలయం తెరిచి సిబ్బంది కనిపించని పరిస్థితి నిత్య కృత్యమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశుసంవర్ధక శాఖ పర్యవేక్షణ అధికారులు పర్యవేక్షించి వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా కొమురం భీమ్ జయంతి



**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 22**.ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు,స్వాతంత్ర్య సమరయోధుడు కొమురం భీమ్ జయంతి ని మండలంలోని కోతులగుట్ట వద్ద కొమురం భీమ్ విగ్రహా కో ఆర్డినేషన్ కమిటీ,విగ్రహానికి కమిటీ సభ్యులు,ఆదివాసీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల హక్కులు,చట్టాలు, రిజర్వేషన్ లు రోజు రోజుకు పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఆదివాసులకు 5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న వంద శాతం ఉద్యోగ రిజర్వేషన్ తీయించారని విమర్శించారు.ఆనాడు కొమురం భీమ్ ఆదివాసీల హక్కుల కోసం నిజాం పాలనకు,బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమించారని అన్నారు.మన ఉద్యోగాలు,మన హక్కులు,చట్టాల రక్షణ కోసం ఆదివాసీలందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మడివి నెహ్రూ,న్యాయవాది మడివి రవితేజ,తుష్టి జోగారావు,ఉయిక రాంప్రసాద్,బేతి ముత్తయ్య,చిచ్చుడి చందర్రావు,వేక లెనిన్,పాయం లక్ష్మణ రావు,కుంజా శ్రీను,చిచ్చుడి రాము,తుష్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన

- హెల్మెట్ వాడకం, ఈవ్‌టీసింగ్ నివారణపై డిజిటల్ తరగతులు
- ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కార్యక్రమం






**కాకినాడ, అక్టోబర్ 22 ,పెన్ పవర్:** కాకినాడలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రహదారి భద్రత, మహిళల రక్షణ, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించే కార్యక్రమం ఘనంగా జరిగింది.బాలాజీ చెరువు సెంటర్‌లోని పిఆర్ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ ప్రాంగణంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించ గా, ట్రాఫిక్%-%1 సీఐ ఎన్. రమేష్, ఎస్ఐ పి. కిషోర్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు .ఈ సందర్భంగా విద్యార్థినులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వీడియోల రూపంలో ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, ఈవ్‌టీసింగ్ , సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ట్రాఫిక్ రూల్స్ పై సూచనలు: ప్రతి మోటార్ సైకిల్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని తెలిపారు. జీబ్రా లైన్ లేని ప్రదేశాల్లో రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సైన్‌ల ప్రాముఖ్యతను వివరించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయరాదని, డ్రైవర్ పక్కన కూర్చోరాదని సూచించారు. బస్సుల ఫుట్‌బోర్డులపై ప్రయాణించడం ప్రమాదకరం అని హెచ్చరించారు. అతి వేగం, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, సడన్ డోర్ ఓపెన్, స్టంట్స్ వంటి నిర్లక్ష్యాలు ప్రాణాంతకమని వివరించారు.మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన: ట్రాఫిక్ అధికారుల బృందం ఈవ్‌టీసింగ్ నివారణ, మహిళల భద్రతా చర్యలు గురించి విద్యార్థినులకు వివరించారు.సైబర్ నేరాల విభాగంలోఆన్లైన్ మోసాలు,ఫేక్ లోన్స్,ఆన్లైన్ జాబ్స్ / వర్క్ ఫ్రాడ్స్,డిజిటల్ అరెస్టులు వంటి అంశాలను ఉదాహరణలతో వివరించారు. అలాగే 112, 1930, 1972 హెల్ప్‌లైన్ నంబర్ల ఉపయోగాలు గురించి విద్యార్థినులకు వివరించి, ఎలాంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో ట్రాఫిక్ రూల్స్ పాటించాలనే అవగాహన పెంపొందడమే కాక, సైబర్ భద్రతపై కూడా విలువైన సమాచారం అందించగలిగామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్ తెలిపారు.

# ఇంటర్ లో తగ్గిన పాస్ మార్కులు



**విజయవాడ అక్టోబరు 22, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసాకి కాస్త ముందుగానే నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు గడువు అక్టోబర్ 22వ తేదీతో ముగియనుంది. ఆ తర్వాత రూ.1,000 ఆలస్య రుసుముతో అక్టోబర్ 30 వరకు ఫీజు చెల్లింపుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల తెలపింది. థియరీ పేపర్లకు రూ.600, ప్రాక్టికల్స్‌కు రూ.275, బ్రిడ్జికోర్సు సబ్జెక్టుకు రూ.165 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అయితే 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థుల పాస్ పర్సంటేజీ, పాస్ మార్కుల విధానంలోనూ కీలక మార్పులు రానున్నాయి. ఈ మేరకు తాజాగా ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం ఇంటర్ జాగ్రఫీ పేపర్ మార్కుల విధానంలో గతంలో మాదిరి 35 శాతం మార్కులు రావల్సిన అవసరం లేదు. ఇకపై కనీసం 30 మార్కులు వచ్చినా ఉత్తీర్ణత పొందినట్లుగానే పరిగణిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఫస్ట్ ఇయర్ రెగ్యులర్ విద్యార్థులకు జాగ్రఫీ ప్రశ్నపత్రం 75 మార్కులకు ఉంటుంది. దీన్ని 85 మార్కులకు చేశారు. కొత్త మార్పులతో జాగ్రఫీని ఎలెక్టివ్ (ఛాయిస్) సబ్జెక్టుగా పరిగణిస్తారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రంతో సమానంగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. అంటే జాగ్రఫీ ప్రాక్టికల్ పరీక్షలను 50 మార్కులకు బదులు 30 మార్కులకు నిర్వహిస్తారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలో కనీసం 35 శాతం అంటే 11 మార్కులు రావాల్సి ఉంటుంది. దీన్ని 30%కి తగ్గించడంతో 9 మార్కులు వస్తే ఉత్తీర్ణత పొందినట్లుగా పరిగణిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో రెగ్యులర్ అభ్యర్థులుగా ప్రవేశం పొందిన ఇంటర్ విద్యార్థులకు మాత్రమే ఇది వర్తిస్తుం

# మూడేళ్ల ముందు నుంచే ప్రచారం

**విజయవాడ, అక్టోబరు 22, పెన్ పవర్:** ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల టైమ్ ఉంది. కానీ రేపో మాపో ఎలక్షన్ అన్నట్లుగా..సీఎం చంద్రబాబు అప్పుడే ప్రచారం స్టార్ట్ చేశారు. ఎక్కడికి వెళ్లినా మీ ఓటు మాకేనని అభ్యర్థిస్తున్నారు. ప్రతీ అంశంలో ప్లస్‌లు, మైనస్‌లు బేరీజు వేసుకుని మరీ ముందుకెళ్తున్నారు. కూటమిలో గ్యాప్ రాకుండా..ప్రజల్లో ప్రభుత్వంపై బ్యాండ్ నేమ్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే..ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు.రేపే నోటిఫికేషన్. పది రోజుల్లో ఎలక్షన్స్. ఈ ఎన్నికలు చాలా కీలకం అన్నట్లుగా ఉంది ఏపీ రాజకీయం. ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా అధికార, విపక్షాలు ప్రతీదాన్ని అడ్వాంటేజ్‌గా మల్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పొలిటికల్ స్టెప్పులు ఆసక్తికరంగా మారాయి. కూటమిగా అధికారంలోకి వచ్చి 15 నెలలు అయిందో లేదో..అప్పుడే రాబోయే ఎన్నికల కసరత్తును స్పీడప్ చేశారు.ఏపీలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు 2029 మేలో జరుగుతాయి. అప్పటివరకు పాలన చూసుకుంటూ నెట్టుకురావొచ్చు. కానీ నాలుగోసారి సీఎంగా బాబు ప్రమాణం చేసిన మరుసటి రోజు నుంచే..రేపటి కోసం ఫ్యూచర్ ప్లాన్ నడుస్తూనే ఉంది. రేపే ఎన్నికలు ఉన్నాయా అన్నట్లుగా..కార్యక్రమాలు..కూటమి ప్రభుత్వ పాలన..సంక్షేమ పథకాలు..ఇలా అన్నీ బ్యాలెన్స్ చేస్తున్నారు. ఎక్కడికెళ్లినా కూటమికి వెన్నుదన్నుగా ఉండాలని ప్రజలను కోరుతున్నారు. మళ్లీ వైసీపీ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఉదాహరణలతో మరీ చెబుతున్నారు. ఏ పథకం అయినా కార్యక్రమం అయినా జనం మధ్యనే చేస్తున్నారు.ఇక ఇప్పటికే సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ అంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసింది కూటమి. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి సీఎం చంద్రబాబే గ్రౌండ్‌లోకి దిగేందుకు రెడీ అవుతున్నారు. నవంబర్ నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తాను అని బాబు ప్రకటించేశారు. ప్రజల దగ్గరికే వెళ్లి పథకాల అమలుపై ఆరా తీయాలని..అలా అయితే ఏవైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అప్పటి దాకా ప్రజల మధ్యనే ఉండేలా ప్రణాళిక రచిస్తున్నారట.పబ్లిక్ పల్స్‌ను పట్టుకోవడంలో చంద్రబాబు మార్క్ వేరే. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ. పైగా గ్రౌండ్ లెవల్‌లో ఏం జరుగుతుందో..జనం ఒపీనియన్ ఏంటో ఎప్పటికప్పుడు రిపోర్టులు తెప్పించుకుని స్టడీ చేయడం బాబుకు ముందు నుంచి అలవాటుగా ఉందట. ఎప్పటికప్పుడు సర్వేలు కూడా చేయించుకుంటూనే ఉన్నారు. వీటన్నింటికీ మించి ఫస్ట్ రిపోర్టులాగా..క్షేత్రస్థాయిలో పర్యటిస్తే..జనాల ఒపీనియన్ తెలుసుకోవచ్చని అనుకుంటున్నారట. ఇక 2029 ఎన్నికల్లో కూడా మొన్నటి లాగే..అద్భుతమైన విజయం సాధించాలంటే ఏమి చేయాలనేదానిపై గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. విపక్షం ఇంకా ఫీల్డ్‌లోకి దిగకముందే ఓ అడుగు ముందుకేసి పబ్లిక్‌కు దగ్గర కావొచ్చని ప్లాన్ వేస్తున్నారట చంద్రబాబు.అటు వైసీపీ కూడా ఇన్ హౌజ్ మీటింగ్‌లో బిజీగా ఉంది. ఘోర పరాజయం..నేతల జంపింగ్‌లు..లీడర్ల అరెస్టులు..ఆ తర్వాత లిక్కర్ స్కామ్ కేసు..ఇలా వరుస ఇష్యూలతో స్ట్రగుల్స్ ఫేస్ చేసిన వైసీపీకి..ఈ మధ్యే ప్రభుత్వాన్ని కార్నర్ చేసేందుకు రెండు పెద్ద ఇష్యూస్ తగిలాయి. నకిలీ మద్యం వ్యవహారం.. మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై..స్ట్రాంగ్ వాయిస్ వినిపించి..ప్రొటెస్టులు, విమర్శలు..అలిగేషన్స్‌తో..కూటమి సర్కార్‌పై కాస్త గట్టిగానే వాయిస్ రేజ్ చేసి జనం దృష్టిని ఆకట్టుకోలిగింది.ఇలా ఎప్పటికప్పుడు ఇష్యూ బేస్డ్‌గా జనంలోకి వెళ్తూ..ఎన్నికల వ్యూహ రచనలో కూడా జగన్ బిజీగా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. మిర్చి, మామిడి రైతుల పక్షాన జగన్ పర్యటనలు చేసి చర్చకు తెరలేపారు. లేటెస్ట్‌గా మెడికల్ కాలేజీ అంశాన్ని వైసీపీ చాలా బలంగా జనాల్లోకి తీసుకెళ్లింది. వైసీపీ నేతల మెడికల్ కాలేజీల టూర్లతో పాటు..మాజీ సీఎం జగన్ నర్సీపట్నంలో పర్యటించిన మెడికల్ కాలేజీ పీపీపీ విధానంపై కూటమి సర్కార్ తీరును తప్పుబట్టారు.ఇక జిల్లాల పర్యటన చేస్తానని గతంలోనే ప్రకటించిన ఫ్యాన్ పార్టీ అధినేత..ముందుగా నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ లీడర్, క్యాడర్‌కు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మరోసారి రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా జగన్ ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. అది ఎప్పుడు ఉంటుందో ఇప్పటికి క్లారిటీ లేదు. అయితే జిల్లాల టూర్ లేక పాదయాత్రకు సంబంధించి త్వరలో షెడ్యూల్ ఇచ్చి వైసీపీ కూడా ప్రజాక్షేత్రంలోకి దిగబోతోందట.అయితే ఫ్యాన్ పార్టీ ఇప్పటి నుంచే పబ్లిక్‌లోకి వెళ్లడమనేది అపోజిషన్ పార్టీగా వాళ్లకు తప్పదు. కానీ అధికారంలో ఉన్న కూటమి ఇప్పుడే అలర్ట్ అవడం.. క్షేత్రస్థాయి పర్యటనకు సీఎం చంద్రబాబు రెడీ అవుతుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. మొత్తానికి ప్రభుత్వం మారి రెండేళ్లు కాకముందే ఏపీలో రాజకీయం రంజుగా మారేలా కనిపిస్తోంది.

# నక్వీకి వార్నింగ్...

**ముంబై, అక్టోబరు 22 పెన్ పవర్:** :పాకిస్తాన్ దేశమే కాదు.. అక్కడి పాలకులు కూడా దుర్మార్గులే. ఇది అనేక సందర్భాల్లో నిరూపితమైంది. ఇప్పుడు కూడా నిరూపితం అవుతోంది. చివరికి క్రికెట్ జట్టును పర్యవేక్షించే వ్యక్తులు కూడా దుర్మార్గంగానేవ్యవహరిస్తున్నారు. భారత్ మీద విషాన్ని కక్కుతున్నారు. ప్లేయర్లు మాత్రమే కాదు.. బోర్డును పర్యవేక్షించేవారు కూడా ఇలా వ్యవహరించడం పట్ల యావత్ క్రికెట్ ప్రపంచం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.ఇటీవల ఆసియా కప్‌జరిగింది. ఇందులో టీమిండియా ఫైనల్ మ్యాచ్లో పాకిస్తాన్ జట్టుపై అద్భుతమైన విజయం సాధించింది. ట్రోఫీ అందుకునే విషయంలో టీమిండియా నిరసన వ్యక్తం చేసింది. పహల్గాం దాడి, సరిహద్దు వద్ద ఉద్రిక్తతలువీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని టీమిండియా ఎసిసి చీఫ్, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మోసిన్ నక్వీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకోవడానికి ఆసక్తిని ప్రదర్శించలేదు. టీమిండియా ప్లేయర్ల నిరసన నేపథ్యంలో ఎసిసి చీఫ్‌ఆసియా కప్, మెడల్స్ తన వెంట తీసుకొని పోయారు.నక్వీ వ్యవహరిస్తున్న తీరు పట్ల భారత క్రికెట్ మేనేజ్మెంట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆసియా కప్ ఫైనల్ జరిగిన రెండు రోజుల తర్వాత ఎసిసి ఎజిఎం సమావేశంలోతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాదు ఎసిసి చీఫ్ కు గట్టి హెచ్చరికలు పంపించింది. ట్రోఫీ సరైన విధానాల్లో పంపించాలని.. లేకపోతే పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. కాదు అధికారిక ఈమెయిల్‌ద్వారా కూడా సందేశం పంపించింది. అయితే ఇప్పటివరకు ఏసీసీ చీఫ్ నుంచి ఎటువంటి ప్రత్యుత్తరం రాలేదు. దీంతో ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలికి తెలియజేస్తామని ఇప్పటికే భారత క్రికెట్‌యాజమాన్యం ప్రకటించింది. ట్రోఫీని తమ వద్దకు ఎలా రప్పించుకోవాలో తెలుసని.. ఎందుకు దశలవారీగా ముందుకు సాగుతామని భారత క్రికెట్ యాజమాన్య ప్రకటించింది.. అయితే ఎసిసి కార్యాలయంలో భారతజట్టుకు ట్రోఫీ అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని నక్వీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎసిసి చీఫ్ గా మాత్రమే కాకుండా, నక్వీ పాకిస్తాన్ మంత్రిగా కూడా ఉన్నారు. దీంతో అతని చేతుల మీదుగా ఎట్టి పరిస్థితుల్లోట్రోఫీని తీసుకునే పరిస్థితి లేదని బీసీసీ స్పష్టం చేసింది. అయితే అంతర్జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం ఆసియా కప్ దుబాయ్ లోని ఏసీసీ కార్యాలయంలోనే ఉందని తెలుస్తోంది. అయితే ఆ ట్రోఫీని తనఅనుమతి లేకుండా బయటికి తరలించకూడదని.. ఇతరులకు అప్పగించకూడదని నక్వీ ఆదేశాలు జారీ చేయడం విశేషం.

# అలజడి రేపుతున్న కొలికపూడి

**విజయవాడ అక్టోబరు 22, పెన్ పవర్:** టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మరోసారి అలజడి రేపారు. తిరువూరులో ఆయన మాట్లాడుతూ ఎంపీ కేశినేని చిన్నిపై తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇద్దరి మధ్య ఉన్న విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. మరోవైపు కొలికపూడిపై టీడీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. ప్రశాంతంగా ఉన్న తిరువూరులో కావాలనే కలకలం రేపుతున్నారని మండిపడుతున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని టార్గెట్ చేస్తూ కొలికపూడి తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ పదవులు అమ్ముకుంటూ అవినీతి పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలో పార్టీ పదవులు ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో లీడర్లు తిరిగే వాళ్లని ఇప్పుడు ఎంపీ కార్యాలయంలోనే కూర్చొని పదవులు డబ్బులు ఇచ్చే వాళ్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రేషన్ మాఫియా, ఇసుక మాఫియా నడుపుతూ పార్టీ పదవులు అమ్ముకుంటున్నారని అన్నారు. ఎంపీ కార్యాలయంలోని మూల్పూరి కిశోర్ చేస్తున్న దందాతో పార్టీ నేతలకు అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ కార్యాలయం కేంద్రంగా సాగుతున్న దందాను అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు కొలికపూడి. ఈ నెల 24న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. తిరువురులో జరుగుతున్న పరిణామాలు వివరిద్దామని కార్యకర్తలకు సూచించారు. అయితే ఎంపీపై కొలికపూడి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. దీంతో కొలికపూడిపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో రాజకీయ అలజడి రేపుతున్నారని ఆగ్రహంతో ఉన్నారు. కొలికపూడి మద్యం దుకాణాల నుంచి నెల నెల వసూళ్లు చేస్తున్నారని, మట్టి మాఫీయను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగుల బదిలీల కోసం కూడా కొలికపూడి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా కొలికపూడి ఏదో రకంగా వార్తాల్లో ఉంటూ వస్తున్నారు. పార్టీలో తిరుగుబాటు చేస్తూ, ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ ఇప్పటికే అధిష్ఠానం వద్ద పలుమార్పులు క్లాస్‌లు కూడా తీసుకున్నారు. ఇప్పుడు మరో కొత్త వివాదంతో మరోసారి సంచలనంగా మారుతున్నారు. పలు మార్లు చంద్రబాబు, ఇతర నేతలు పిలిచి ఆయనకు హితబోధ చేశారు. కానీ ఆయనలో మార్పు కనిపించలేదు.

# నారాయణ... నారాయణ

**నెల్లూరు, అక్టోబరు 22, పెన్ పవర్:** ఏపీ రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్ టాపిక్ గానే ఉంటుంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఉద్దేశించి మంత్రి నారాయణ చేసినట్లుగా భావిస్తున్న 'జీరో' వ్యాఖ్యలు టీడీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తన సీటును త్యాగం చేసిన వర్మకు, జనసైనికులు, కొందరు కూటమి నాయకుల నుంచి ఇప్పటికే అవమానాలు ఎదురవుతున్నాయి. తాజాగా మంత్రి నారాయణ వ్యాఖ్యలతో పిఠాపురం టీడీపీలో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరింది.పిఠాపురం టీడీపీలో వర్మ బలమైన నేతగా గుర్తింపు పొందారు. గతంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన రికార్డు ఆయనకుంది. 2024 ఎన్నికల్లో కూటమి ఒప్పందంలో భాగంగా ఈ సీటు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటాయించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలు, ముఖ్యంగా ఎమ్మెల్సీ పదవి హామీతో వర్మ తన సీటును త్యాగం చేశారు. పవన్ కల్యాణ్ విజయం కోసం ఆయన, ఆయన అనుచరులు క్రియాశీలకంగా పనిచేశారు. అయితే, ఎన్నికల ఫలితాల తర్వాత పిఠాపురంలో టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య సమన్వయం లోపించింది. ముఖ్యంగా వర్మకు, ఆయన అనుచరులకు జనసైనికుల నుంచి సరైన గౌరవం దక్కలేదనే ఆరోపణలు వచ్చాయి. జనసేన నేత, పవన్ సోదరుడు నాగబాబు వంటి నాయకులు సైతం పరోక్షంగా వర్మను ఉద్దేశించి సెటైర్లు వేయడం ఈ వివాదానికి ఆజ్యం పోసింది. అధిష్ఠానం ఆదేశాలకు కట్టుబడి వర్మ మౌనం వహించినప్పటికీ, ఆయన వర్గీయుల్లో అసహనం పెరిగింది., మంత్రి నారాయణ కొందరితో మాట్లాడినట్లుగా చెబుతున్న ఒక ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఆడియోలో, పిఠాపురంలో కూటమిలో జరుగుతున్న అంతర్గత విభేదాల గురించి ప్రస్తావిస్తూ%ౌ% "వర్మ చాలా దూకుడు ఉన్న వ్యక్తి. పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత, మన పార్టీ నేత (వర్మ)తో వాళ్లకు (జనసైనికులకు) ఘర్షణ జరుగుతోంది. గత మూడు నాలుగు నెలల నుంచి అతన్ని (వర్మను) జీరో చేశాం" అన్నట్టుగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వర్మకు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. తాను చంద్రబాబు, లోకేశ్‌ల ఆదేశాల మేరకే మౌనంగా ఉన్నానని, పార్టీ బలోపేతం కోసమే ఎటువంటి విమర్శలకూ సమాధానం చెప్పడం లేదని వర్మ స్పష్టం చేశారు. "ఎవడో కర్మ అంటే నాకేంటి, ఎవడో గడ్డిపరక అంటే నాకేంటి. వర్మ అంటే ఏమిటో పిఠాపురం ప్రజానీకానికి తెలుసు" అంటూ మంత్రి నారాయణపై పరోక్షంగా సెటైర్లు వేశారు. తాను టీడీపీలో పిల్లర్ లాంటి వాడినని కూడా స్పష్టం చేశారు.వివాదం పెద్దదై, కూటమిలో ప్రకంపనలు సృష్టించడంతో మంత్రి నారాయణ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తన మాటలను వక్రీకరించారని, తాను పిఠాపురంలో టీడీపీ, జనసేన మధ్య ఉన్న విభేదాలను 'జీరో' చేశామని మాత్రమే చెప్పానని వివరణ ఇచ్చుకున్నారు. సోషల్ మీడియాలో కట్ అండ్ పేస్ట్ చేసి ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి నారాయణను వర్మ కలిసి చర్చించారు. ఈ భేటీ తర్వాత వర్మ మాట్లాడుతూ.. మంత్రి నారాయణపై వస్తున్న వార్తలు అసత్య ప్రచారాలని కొట్టిపారేశారు. పేటీఎం బ్యాచ్ చేసే అసత్య ప్రచారాలను నేను పట్టించుకోనని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన సమన్వయంతోనే పనిచేస్తున్నాయని, మంత్రి నారాయణ కాకినాడ జిల్లాలో వారధిగా పనిచేస్తున్నారని వర్మ ప్రకటించడం గమనార్హం.మొత్తంగా, మంత్రి నారాయణ వ్యాఖ్యలు కూటమిలోని వర్గపోరును ముఖ్యంగా టీడీపీ పరిస్థితిని మరోసారి బట్టబయలు చేశాయి. వర్మ త్యాగాన్ని కొందరు నాయకులు తేలికగా తీసుకుంటున్నారనే భావన టీడీపీ శ్రేణుల్లో బలపడింది. హైకమాండ్ జోక్యంతో ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ, వర్మ విషయంలో అధిష్ఠానం హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి, ఆయనకు దక్కాల్సిన గౌరవం లభించకపోతే పిఠాపురం టీడీపీలో అసంతృప్తి రాజుకునే ప్రమాదం లేకపోలేదు. ఈ పరిణామాలు కూటమి సమన్వయానికి సవాల్‌గా నిలుస్తున్నాయి.

# చెత్తతో కరెంట్ తయారీ

**తిరుపతి, అక్టోబరు 22, పెన్ పవర్:** తిరుపతిలో చెత్తతో కరెంటు తయారు చేసే ప్లాంట్ మళ్ళీ మొదలైంది! 2016లో ఆగిపోయిన ఈ ప్రాజెక్టును ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ముందుకు తెచ్చింది. 33 ఎకరాల్లో 12 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో కసరత్తు చేస్తున్నారు. చెత్తను వేరు చేసి, మండించి, విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. దీనితో తిరుపతి చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుకు మళ్లీ ప్రయత్నాలు మొదలయ్యాయి. 2016లో రూ.100 కోట్లతో 12 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్లాంట్ పెట్టాలని అనుకున్నారు. అప్పట్లో జిందాల్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కూడా జరిగింది. కానీ స్థలం దొరక్క ఆగిపోయింది.. దీంతో ఆ ప్రాజెక్ట్ అక్కడితో ఆగిపోయింది. ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ ప్రాజెక్టును మళ్లీ ముందుకు తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి క్లస్టర్ పరిధిలో 33 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని జులైలో ఆదేశాలు ఇచ్చింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ కూడా ఈ విషయంలో ఆలస్యం చేయొద్దని అధికారులకు సూచించారు. దీంతో అధికారులు ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్లాంట్ వస్తే తిరుపతిలో చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు.తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. ఈ ప్లాంట్‌లో, ముందుగా చెత్త బరువును తూకం వేస్తారు. ఆ తర్వాత, అందులోని లోహాలు, కరగని ప్లాస్టిక్, టైర్లు, గాజు వస్తువులు, భవనాల వ్యర్థాలు వంటి వాటిని వేరు చేస్తారు. మండేందుకు అనువైన చెత్తను ఒక నిల్వ కేంద్రంలో (స్టోరేజ్ పిట్) నింపుతారు. ఈ నిల్వ కేంద్రంలో ఏడు వేర్వేరు భాగాలు ఉంటాయి. ప్రతి రోజు ఒక భాగంలో చెత్తను నిల్వ చేయడం ద్వారా, దానిలోని తడి శాతాన్ని తగ్గిస్తారు . ఎనిమిదో రోజున, ఆటోమేటిక్ క్రేన్ల సహాయంతో స్టోరేజ్ పిట్ నుంచి చెత్తను బాయిలర్‌లోకి పంపుతారు. బాయిలర్‌లో చెత్తను మండించడం వల్ల అందులోని నీరు ఆవిరిగా మారుతుంది. ఈ ఆవిరి శక్తిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తి అయిన విద్యుత్తును బాయిలర్ పక్కనే ఉన్న స్విచ్ యార్డుకు పంపిస్తారు. అక్కడి నుంచి, ఈ విద్యుత్తును ఏపీఎస్పీడీసీఎల్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు.ఈ విధంగా, వ్యర్థాలను ఉపయోగకరమైన విద్యుత్తుగా మార్చే ప్రక్రియ జరుగుతుంది. ఈ పద్ధతి పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. చెత్తను వేరు చేయడం, నిల్వ చేయడం, ఆపై మండించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. చెత్తను బాయిలర్‌లో కాల్చినప్పుడు, వెలువడే వాయువులను ఫ్లూగ్యాస్ క్లీనింగ్ పద్ధతిలో శుద్ధి చేస్తారు. ఈ ప్రక్రియలో స్లాక్డ్ లైమ్, యాక్టివేటెడ్ కార్బన్ వంటివి వాడతారు. శుద్ధి చేసిన వాయువులను 65 మీటర్ల ఎత్తులో ఉన్న పొగగొట్టం ద్వారా బయటకు వదులుతారు. చెత్తను కాల్చగా 14 శాతం ఫ్లైయాష్ మిగులుతుంది. ఈ ఫ్లైయాష్‌తో రోజుకు 7500 ఇటుకలు తయారు చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణతో పాటు, ఇటుకల తయారీకి అవసరమైన ముడిసరుకు కూడా లభిస్తుంది.కర్నూలు సభలో ఆసక్తికర సన్నివేశాలుతిరుపతి, చంద్రగిరి పరిసరాల్లో 12 మెగావాట్లతో ఈ పవర్ ప్లాంట్ ప్లాన్ చేస్తున్నారు. రోజుకు 600 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు అవసరం అవుతాయి. తిరుపతి నగరంలో పోగయ్యే చెత్త 227 మెట్రిక్ టన్నులు ఉంటుంది. ప్లాంటుకు రోజుకు 90 మెట్రిక్ టన్నుల చెత్త తరలిస్తారు.. మిగతాది తిరుపతి పరిసరాల నుంచి సేకరిస్తారు.ప్లాంటుకు రోజుకు 500 కేఎల్‌డీ నీళ్లు అవసరం అవుతాయి అంటున్నారు. మొత్తం మీద పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి.



# 300 ఇళ్లు... 350 సర్కార్ కొలువులు

**కడప అక్టోబరు 22, పెన్ పవర్:** కడపలోని పెద్ద తండా గ్రామం జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. 300 ఇళ్లున్న ఈ మారుమూల తండాలో.. ఒక్కరు ఇద్దరూ కాదు.. ఏకంగా 350 మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. కనీస సౌకర్యాలు లేని ప్రాంతం నుంచి వచ్చిన ఈ తండా వాసులు విద్య విలువను గుర్తించి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారు. పేదరికాన్ని జయించి, బాగా చదువుకుని ప్రభుత్వ కొలువులు సాధించారు. ఇళ్ల కన్నా.. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగస్తులు ఉండటం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తోంది. కొన్నాళ్ల క్రితం వరకు కూడా ఊరికో ప్రభుత్వ ఉద్యోగి ఉంటే చాలా గొప్పగా భావించేవారు. అయితే ఇప్పుడు చాలా మంది యువత ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుని ఆదిశగా కష్టపడుతున్నారు. కనుక ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే గ్రామం మాత్రం వీటన్నింటికి భిన్నం. ఇక్కడ మొత్తం ఇళ్ల సంఖ్య 300 అయితే ఉద్యోగాలు చేసే వారి సంఖ్య.. 350. వీరిలో ప్రభుత్వ ఉద్యోగులే అధికం. అవును మీరు విన్నది నిజమే. ఇక్కడి చాలా ఇళ్లలో తప్పనిసరిగా ఓ ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు. కొన్ని ఇండ్లలో ఇద్దరు, ముగ్గురు కూడా ఉన్నారు. మరి ఇంత మంది ప్రభుత్వ కొలువులు సాధించారంటే ఇదేదో బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం, పట్టణాలకు దగ్గరగా ఉన్న ప్రాంతం అనుకుంటే పొరపాటే.ఇదొక మారుమూల తండా. కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉంది ఈ తండా. ఇక్కడ నుంచి కాలేజీకి వెళ్లాలంటే.. 50 కిలోమీటర్లు ప్రయాణించాలి. ఇంటికి దగ్గర్లోనే బడి ఉన్నా.. చదువుకోమంటే బద్దకించే వారు ఎందరో ఉన్నారు. కానీ ఈ తండా వాసులు మాత్రం అలా కాదు. వారికి చదువు విలువ తెలుసు. అందుకే గ్రామంలోని చాలా మంది బాగా చదువుకుని ప్రభుత్వ కొలువు సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. మరి ఇంతకు ఈ తండా ఎక్కడ ఉంది అంటే.... కంభంవారిపల్లి మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ పరిధిలో ఉంది పెద్ద తండా. ఇది చుట్టు పక్కల గ్రామాలకు ఆదర్శరంగా నిలుస్తుంది. సుమారు 40 సంవత్సరాల క్రితం ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. వైద్యం, విద్య తండా వాసులకు అందని ద్రాక్ష. అలాంటి గ్రామం నేడు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. ఊళ్లో ఇక్కడ సుమారు 300 గడపలు ఉంటే.. ఉద్యోగులు సుమారు 350 మంది ఉన్నారు. అటవీ ప్రాంతం కావడంతో ఈ గ్రామస్తుల పుర్వీకులు.. కట్టెలు కొట్టి, అడవిని నమ్ముకొని జీవనం సాగించేవారుఅయితే తమలానే తమ పిల్లలు కష్టపడకూడదని భావించిన వారు.. పిల్లలను బాగా చదివించారు. పిల్లలు కూడా తల్లిదండ్రుల కష్టాన్నిఅర్థం చేసుకుని.. బాగా చదివారు. ఎక్కువ మంది పట్టణ ప్రాంతాల్లోని వసతి గృహాల్లో ఉంటూనే చదివి, ఉన్నత స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం గ్రామంలో టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, పోలీసులు, బ్యాంకు మేనేజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు, టీటీడీ ఉద్యోగులు, వైద్యులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉన్నారు. వీరంతా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారే కావడం విశేషం. పేదరికానికి భయపడకుండా బాగా చదవి.. మంచి ఉద్యోగం సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

## ఒకే టెస్టులో 10 వికెట్లు.. పాక్ స్పిన్నర్ ధాటికి బుమ్రాకు టెన్షన్ టెన్షన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ లేటెస్ట్ టెస్ట్ ర్యాంకింగ్స్ లో పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ దూసుకొచ్చాడు. ప్రస్తుతం సౌతాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో అదగొడుతున్న ఈ పాక్ స్పిన్నర్.. బుధవారం (అక్టోబర్ 22) ప్రకటించిన ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి ఎగబాకాడు. ఈ సిరీస్ కు ముందు ఆరో స్థానంలో ఉన్న నోమన్ అలీ తొలి టెస్ట్ తర్వాత ఏకంగా నాలుగు స్థానాలు ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. లాహోర్ వేదికగా సౌతాఫ్రికాతో ముగిసిన తొలి టెస్టులో 10 వికెట్లు పడగొట్టిన నోమన్.. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్ లో 6.. రెండో ఇన్నింగ్స్ లో 4 వికెట్లు పడగొట్టి సఫారీలను తన స్పిన్ ధాటికి కుదేలు చేశాడు.

టీమిండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. నోమన్ ఆలీకి ఇది కెరీర్ బెస్ట్ ర్యాంక్ కావడం విశేషం. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కంటే అలీ కేవలం 29 పాయింట్ల దూరంలో ఉన్నాడు. బుమ్రా ఖాతాలో 882 రేటింగ్ పాయింట్స్ ఉంటే.. నోమన్ అలీ ఖాతాలో 853 రేటింగ్ ఉన్నాయి. ప్రస్తుతం సౌతాఫ్రికాతో పాకిస్థాన్ రావల్పిండి వేదికగా రెండో టెస్ట్ ఆడుతోంది. ఈ మ్యాచ్ లో నోమన్ అలీ తొలి టెస్ట్ ప్రదర్శనను రిపీట్ చేస్తే బుమ్రాను అధిగమించే అవకాశం ఉంది. హెన్రీ, రబడా, కమ్మిన్స్, హేజాల్ వుడ్ వరుసగా మూడు, నాలుగు, ఐదు, ఆరు స్థానాల్లో నిలిచారు.

విండీస్ తో జరిగిన సిరీస్ లో తన స్పిన్ మ్యాజిక్ తో రాణించిన కుల్దీప్ యాదవ్ ఏడు ర్యాంక్ లు ఎగబాకి 14 వ స్థానానికి చేరుకున్నాడు. ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ 12 ర్యాంక్ లో ఉన్నాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికి వస్తే ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు జో రూట్ అగ్ర స్థానంలోనే కొనసాగుతున్నాడు. బ్రూక్, విలియంసన్, స్మిత్ వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. విండీస్ తో సిరీస్ కు ముందు ఏడో స్థానంలో ఉన్న జైశ్వాల్.. ఐదో ర్యాంక్ కు చేరుకున్నాడు. ఆల్ రౌండర్ విభాగానికి వస్తే జడేజా ఎవరికి అందనంత దూరంలో అగ్ర స్థానంలో ఉన్నాడు. మెహదీ హసన్ మిరాజ్, స్టోక్స్, ముల్డర్, కమ్మిన్స్ వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు.

## అడిలైడ్‌లో ఆస్ట్రేలియా, ఇండియా రెండో వన్డే.. లైవ్ స్ట్రీమింగ్, టైమింగ్, స్క్వాడ్ వివరాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** మూడు వన్డేల సిరీస్ లో భాగంగా ఇండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య గురువారం (అక్టోబర్ 23)రెండో వన్డే ప్రారంభం కానుంది. అడిలైడ్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ లో ఆతిధ్య ఆస్ట్రేలియా ఫేవరేట్ గా బరిలోకి దిగనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో విజయం సాధించి ఊపు మీదున్న ఆస్ట్రేలియా రెండో వన్డేలోనూ గెలిచి సిరీస్ గెలవాలని భావిస్తోంది. మరోవైపు గిల్ కెప్టెన్సీలోని ఇండియా ఎలాగైనా రెండో వన్డేలో గెలిచి సిరీస్ సమం చేయాలనే పట్టుదలతో కనిపిస్తోంది. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ కు రెండు జట్ల స్క్వాడ్, టైమింగ్, లైవ్ స్ట్రీమింగ్ వివరాలు ఇప్పుడు చూద్దాం..

**టైమింగ్, లైవ్ స్ట్రీమింగ్, టెలికాస్టింగ్ వివరాలు:**
భారత కాలమానం ప్రకారం ఇండియా, ఆస్ట్రేలియా మధ్య రెండో వన్డే ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. టాస్ ఉదయం 8:30 గంటలకు వేస్తారు.

**లైవ్ టెలికాస్ట్:** స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ మూడు వన్డేలను ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది

**లైవ్ స్ట్రీమింగ్:** జియో సినిమా యాప్, వెబ్‌సైట్ లో ప్రత్యక్ష ప్రసారం అందుబాటులో ఉంటుంది.

**రెండో వన్డేకు ఇండియా స్క్వాడ్:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ధృవ్ జురెల్, యశస్వి జైస్వాల్, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ

**ఇండియాతో రెండో వన్డేకు ఆస్ట్రేలియా స్క్వాడ్:**
మిచెల్ మార్ష్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), మాట్ రెన్షా, కూపర్ కొన్నోలీ, మిచెల్ ఓవెన్, మిచెల్ స్టార్క్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ఆడమ్ జంపా, బెన్ ద్వార్షుయిస్, మార్నస్ లాబుస్చాగ్నే, జేవియర్ బార్ట్‌లెట్

**అడిలైడ్ ఓవల్ పిచ్ రిపోర్ట్:**
అడిలైడ్ ఓవల్‌లోని పిచ్ బ్యాటింగ్ కు స్వర్గధామం. పెర్త్ లో లాగ బౌన్సీ వికెట్ ఇక్కడ ఉండదు. వికెట్ ఫ్లాట్ గా ఉంటుంది. బ్యాటర్లు పరుగుల వరద పారించవచ్చు. అయితే ఈ పిచ్ స్పిన్నర్లకు బాగా అనుకూలించే అవకాశాలు ఉన్నట్టు రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇండియాలో స్పిన్నర్లు ఈ మ్యాచ్ లో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకునే అవకాశాలు ఉన్నాయి.

## ఐసీసీ దగ్గరే తేల్చుకుంటం: ఆసియా కప్ టైటిల్ వివాదంపై BCCI కీలక నిర్ణయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా కప్ టైటిల్ వివాదంపై బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పంచాయతీని ఐసీసీ దగ్గరే తేల్చుకోవాలని డిసైడ్ అయ్యింది. 2025, డిసెంబర్ 4 నుంచి 7 వరకు దుబాయ్‌లో జరగనున్న ఐసీసీ బోర్డు సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తాలని బీసీసీఐ నిర్ణయించుకుంది. తన చేతుల మీదుగానే ఇండియా ఆసియా కప్ టైటిల్ తీసుకోవాలనే ఏసీసీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీ ప్రతిపాదనను అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది.

వివాదం ఏంటంటే..? 2025 ఆసియా కప్ విజేతగా ఇండియా నిలిచిన విషయం తెలిసిందే. 2025, సెప్టెంబర్ 28న దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్?లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్?ను చిత్తు చేసి టీమిండియా విజేతగా అవతరించింది. అయితే.. పహల్గాం ఉగ్రదాడి నిరసనగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మన్?గా ఉన్న పాకిస్తాన్ మంత్రి మోహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకునేందుకు ఇండియా నిరాకరించింది. టోర్నీ విజేతగా నిలిచినప్పటికీ ఒట్టి చేతులతోనే దుబాయ్ నుంచి టీమిండియా ప్లేయర్స్ ఇండియా తిరిగొచ్చారు. దీంతో ఆసియా కప్ టైటిల్?ను తన వెంటే తీసుకెళ్లారు మోహ్సిన్ నఖ్వీ. ఈ క్రమంలో ఆసియా కప్ 2025 ట్రోఫీని వెంటనే భారత క్రికెట్ జట్టుకు అందించాలని డిమాండ్ చేస్తూ ఏసీసీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీకి బీసీసీఐ మెయిల్ పంపింది. బీసీసీఐ మెయిల్?కు మోహ్సిన్ నఖ్వీ అంతే ఘాటుగా సమాధానమిచ్చాడు. ఆసియా కప్ ట్రోఫీని భారతదేశానికి అప్పగించడం కుదరదని తేల్చి చెప్పాడు. ట్రోఫీని ఇండియాకు పంపేది లేదని కుండబద్దలు కొట్టాడు. ఒకవేళ బీసీసీఐ ట్రోఫీ కావాలనుకుంటే.. దుబాయ్?లో ఒక ప్రజెంటేషన్ వేడుకను నిర్వహించి.. ఆ వేడుకలో తన చేతుల మీదుగా బీసీసీఐ అధికారి, ఒక టీమిండియా ప్లేయర్ ఆసియా కప్ టైటిల్ తీసుకోవచ్చని తెలిపాడు. అయితే.. నఖ్వీ ప్రతిపాదనను బీసీసీఐ అంగీకరించలేదు. ట్రోఫీ అప్పగింతకు సంబంధించి నఖ్వీ ప్రపోజల్?ను మేము అంగీకరించమని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. ఆసియా కప్ టైటిల్ వివాదాన్ని ఐసీసీ దగ్గరకు తీసుకెళ్తామని.. రాబోయే ఐసీసీ బోర్డు సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని ఆయన తెలిపారు.

## రిస్క్ చేయాలని డిసైడైన జాన్వీ కపూర్







ఎవరికైనా సక్సెస్, ఫెయిల్యూర్లు సహజం. అయితే సక్సెస్ ఎవరికైనా కిక్కిస్తే ఫెయిల్యూర్ మాత్రం చాలా డిజప్పాయింట్ చేస్తుంది. అయితే కొందరు మాత్రం ఫెయిల్యూర్ ను దృష్టిలో పెట్టుకుని, మళ్లీ అలాంటివి రాకుండా జాగ్రత్త పడితే, ఇంకొందరు మాత్రం ఫెయిల్యూర్ వచ్చినంత మాత్రాన దిగులు పడుతూ కూర్చుంటే ఎలా అని కెరీర్లో ముందుకెళ్తూ ఉంటారు. జాన్వీ కపూర్ ఇందులో ఆఖరి కోవలోకి వస్తుంది. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్ గా జాన్వీ నుంచి వచ్చిన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీ కీ తులసీ కుమారి సినిమాలు బాక్సాఫీస్ వద్ద అనుకున్న ఫలితాల్ని అందుకోలేకపోయాయి. అయినప్పటికీ జాన్వీ కృంగి పోలేదు.

**యాక్షన్ సినిమాకు ఓకే చెప్పిన జాన్వీ**

ఆ సినిమాలు ఫ్లాప్ అయినా జాన్వీ మాత్రం తర్వాతి సినిమాను లైన్ లో పెట్టి అందరికీ షాకిచ్చింది. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధాన పాత్రల్లో కరణ్ జోహార్ నిర్మాణంలో ఓ కొత్త యాక్షన్ డ్రామాకు జాన్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే జాన్వీ ఈ సినిమా ఒప్పుకోవడానికి కారణం.. తాను కేవలం రొమాంటిక్ సినిమాలు మాత్రమే కాదు, ఏ జానర్ సినిమాలైనా చేయగలనని నిరూపించుకోవాలనుకోవడం. రాజ్ మెహతా దర్శకత్వంలో రానున్న ఈ సినిమా యాక్షన్, రివెంజ్, ఇంటెన్స్ డ్రామాతో రూపొందనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ మూవీలో జాన్వీకి చాలా స్ట్రాంగ్ రోల్ దక్కిందని, ఈ సినిమా ద్వారా తన ఎనర్జీ, ఎమోషన్, స్క్రీన్ ప్రెజెన్స్ ను మరింత బలంగా చూపించే అవకాశముందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఫ్యాన్స్ మాత్రం టైగర్ ష్రాఫ్, లక్ష్యతో జాన్వీ కెమిస్ట్రీ ఎలా ఉంటుందోనని డిస్కస్ చేసుకుంటున్నారు.

**ఛాలెంజింగ్ రోల్స్ పై ఫోకస్**

రెండు ఫ్లాపుల తర్వాత జాన్వీ ఇలాంటి అడుగు వేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఇలాంటి సినిమాలు ఎంచుకుని, ఫ్లాపులు తన కెరీర్ ను డిసైడ్ చేయలేవని జాన్వీ నిరూపించుకోవాలని చూస్తుంది. అంతేకాదు, నటిగా కూడా తనను ఛాలెంజ్ చేసే సినిమాలను ఎంచుకోవాలని డిసైడై, అలాంటి క్యారెక్టర్లపైనే జాన్వీ ఫోకస్ చేసి రిస్క్ చేయడానికి కూడా జాన్వీ రెడీ అయిందని బాలీవుడ్ మీడియా వర్గాలంటున్నాయి. ఈ సినిమా సక్సెస్ అయితే ఇప్పటివరకు ఉన్న జాన్వీ క్రేజ్ మరో లెవెల్ కు వెళ్లడం ఖాయం. ఎవరైనా వరుస ఫ్లాపులు వచ్చినప్పుడు సేఫ్ ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుని హిట్ అందుకోవాలని చూస్తారని, కానీ జాన్వీ మాత్రం భిన్నంగా ఆలోచించి తన సత్తా ఏంటో చాటాలని కసిగా ఉందని, ఏ నటికైనా ఇలాంటి లక్షణమే ఉండాలని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com